ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★★

Regd. A-308,

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-50
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు కాలం అం॥ 1కి	4-00
కంట్రాక్టు 100 అం॥ 12 నెలలకు	3-00
కంపెనీలు పెండర్లు, కోర్టు నోటీసులు	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	4-00

110646

సంపుటి:3 సంచిక 254 * సికిందరాబాద్ 18-6-1963 మంగళవారం * 6 పేజీలు: 7 నయా పైసలు

రెజాంగ్ లా ప్రాంతంపై 200 మంది చైనీస్ సైనికుల అతిక్రమణ

80 కి పైగా గుర్రాలతో సరిహద్దు దాటివచ్చి "కవ్వింపు ప్రదర్శనలు" జరిపినట్టు వెల్లడి

పెకింగ్ ప్రభుత్వానికి ఇండియా తీవ్రఆక్షేపణ

న్యూఢిల్లీ, జూన్ 17

జూన్ 3వ తేదీనాడు 200 మంది చైనీస్ సైనికులు 80 లేదా అంతకంటె ఎక్కువ సంఖ్యలోనే గుర్రాలను తీసుకొని లఢక్‌లోని రెజాంగ్‌లావద్ద భారతభూభాగంలోకి చొచ్చుకొని వచ్చి "కవ్వింపు ప్రదర్శనలు" "జరిపారు"

రెజాంగ్ లా, స్పాంగూర్ సరస్సు ప్రాంతానికి దక్షిణాన ఉన్నది.

చైనా పేర్కొనే 1959 సంవత్సరపు వాస్తవాధీన ప్రాంతశ్రేణికి కూడా ఇవతలి వైపున ఉన్న ఈ ప్రాంతాన్ని ఇలా అతిక్రమించడం పట్ల భారత ప్రభుత్వం చైనీస్ ప్రభుత్వానికి తీవ్ర ఆక్షేపణ తెలిపినది. ఆ లేఖను నేడిక్కడ విడుదల చేశారు.

తమ ఏకపక్ష యుద్ధవిరమణ పరతులను అడ్డంగా పెట్టుకొని చైనీస్ దళాలు తామే విధించిన 20 కి.లో.మీటర్ల నిస్సైన్యీకృత మండలానికి కూడా ఇవతల ఉన్న ప్రాంతాలలోకి చొచ్చుకొని రావడం కొనసాగిస్తూనే ఉన్నారని ఆ లేఖ పేర్కొన్నది. అలాచేసి వారు తామే ప్రకటించిన ఏకపక్షయుద్ధ విరమణను ఉల్లంఘించడమే కాక తాము "సూత్రప్రాయంగా" అంగీకరించినట్టు పైగా చెప్పుకొంటున్న కొలంబో ప్రతిపాదనలను కూడా ఉల్లంఘించారు. దీనంతటినీబట్టి స్పష్టమయే దేమంటే చైనీస్ ప్రభుత్వం ఏసూత్రాలకూ కట్టుబడి ఉండదు.

శాంతి మార్గానికి తిరిగి రావాలని సూచన

చైనీస్ ప్రభుత్వం తన దురాక్రమణ, తంత్రాన్ని వెదరించి లొంగదీయాలన్న తత్వాన్ని విడనాడాలని. తమ విధానాలలో తప్పును గుర్తించి, శాంతి మార్గానికి రావాలని భారత ప్రభుత్వం మరోసారి కోరుతున్నది.

రక్షణ మంత్రితో విభేదాల వార్తపై టి.టి.కె. ఖండన

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎస్.ఐ)

రక్షణమంత్రి శ్రీ వై.బి. చవాన్‌తో తనకు తీవ్ర భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయన్న వార్తను ఆర్థిక-రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో తీవ్రంగా ఖండించారని తెలుస్తున్నది.

ఉభయ మంత్రుల మధ్య విభేదాలు ఏర్పడినట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాలలోను, వెలువల వ్యాప్తిలోఉన్న వార్తలపై స్పష్టీకరించ వలసినదిగా పలువురు సభ్యులు శ్రీ కృష్ణమాచారిని కోరారట. ఆ వార్తలు నిరాధారమైనవనీ, రక్షణ మంత్రికి తనకు మధ్య సన్నిహిత సహకారం కలదని టి. టి. కె. పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితి కొనసాగింపునకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అంగీకారం

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎస్.ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకార్యవర్గం జాతీయ అత్యవసర పరిస్థితిపై సమీక్షజరిపి అత్యవసరవసర పరిస్థితి కొనసాగాలని అంగీకరించినట్టు తెలుస్తున్నది.

నేడు జరిగిన కార్యవర్గ సమావేశానికి ప్రధాని నెహ్రూ, అధ్యక్షత వహించారు.

దేశంలో రాజకీయ ఆర్థిక పరిస్థితు

(మిగతా 2 వ పేజీలో)

రోదసీ యాత్రికులకు రుచికరమైన టూత్ పేస్ట్

మాస్కో, జూన్ 17 (ఎ.పి.)

రోదసీ యానం చేస్తున్న కాలంలో దంతధావనానికి వీలుండదనే విషయం సోవియట్ అంతరిక్ష యాత్రికులకు స్వానుభవం ద్వారా తెలిసివచ్చింది.

భారరహితస్థితిలోమామూలు బ్రష్, టూత్ పేస్ట్ వాడటం సాధ్యపడదు. అందుచేత సోవియట్ రోదసీ యాత్రికులు ప్రస్తుతం నీరు పుక్కిలిపట్టడంతో సరిపెట్టు కోవలసి వస్తున్నది.

రోదసీ టూత్ పేస్టులను రష్యన్లు ప్రస్తుతం రూపొందిస్తున్నారు. వళ్ళను శుభ్రపరచడమే కాక, తినటానికి రుచిగా ఉండే టూత్ పేస్టులను తయారు చేస్తున్నారని టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

గ్రీస్ ప్రధానిగా పిపినెలిస్ నియామకం

ఏథెన్స్, జూన్ 17 (రాయిటర్)

అజమాయిషీ మంత్రి మండలిని ఏర్పరచటానికిగాను శ్రీ పనయోటిస్ పిపినెలిస్‌ను గ్రీస్ రాజు పాల్ నేడు నియమించారు.

శ్రీ పిపినెలిస్ వయస్సు 64 సంవత్సరాలు పదవీ విరమణ చేస్తున్న కారమన్లిస్ ప్రభుత్వంలో ఆయన వాణిజ్య మంత్రి.

రాజీనామాపై ప్రకటన ఎప్పుడు చేయాలని శ్రీమాలవీయ యోచన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ.)

కేంద్రమంత్రి వర్గం నుండి తన రాజీనామాపై ప్రకటన ఎప్పుడు చేయాలనే విషయాన్ని శ్రీ కె. డి. మాలవీయ ఇంకా పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది.

తాను చేయదలచిన ప్రకటనను ముందుగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో చేయాలా, లేక పార్లమెంటులోనా అనే విషయంపై ఆయన ఇంకా నిర్ణయానికి రాలేదని తెలుస్తున్నది.

రాష్ట్రాలకు చక్కెర కోటా కేటాయిస్తూ ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ.)

జూన్ మాసానికి వివిధ రాష్ట్రాలకు అవసరమైన చక్కెర కోటాలను కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందని ఒక పత్రికా ప్రకటన పేర్కొంటున్నది. ఏప్రిల్, మే మాసాలలో ఇచ్చిన రెండు లక్షల టన్నుల కోటా పద్ధతిలోనే ప్రస్తుత కోటాలను కూడా ఇచ్చారు.

ఈ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వాలకు చక్కెర ఫ్యాక్టరీలకు తంతి ద్వారా తెలియజేశారు.

నిరాయుధీకరణ సభ వాయిదా

జెనీవా, జూన్ 17 (రాయిటర్)

నిరాయుధీకరణ సమస్యపై పదిదేశాల మహాసభ ఈనెల 21వ తేదినాటి సమావేశం అనంతరం జూలై 30వ తేదీ వరకు సమావేశాన్ని వాయిదా వెయ్యాలని నేడు నిశ్చయించినట్టు పశ్చిమ దేశం ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

వాలెంటినాకు ప్రధాని నెహ్రూ అభినందన సందేశం

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎస్.ఐ.)

వోస్టాక్-6 రోదసీ నౌకలో విజయవంతంగా భూప్రదక్షిణాలు చేస్తున్న ప్రథమ మహిళ వాలెంటినా తెరెష్కోవాను అభినందిస్తూ ప్రధాని నెహ్రూ సందేశం పంపారు.

టాస్ న్యూఢిల్లీ విలేఖరి ద్వారా పంపిన అభినందన సందేశంలో ప్రధాని నెహ్రూ యీలా అన్నారు.

"సోవియట్ మహిళ ఒక రోదసీ యాత్రికురాలై భూప్రదక్షిణాలుచేస్తున్నదని వార్త మహోత్సాహాన్ని హర్షాన్ని కలిగిస్తున్నది

"ఆ మహిళ తెరష్కోవాను రోదసీ ప్రయోగాలలో మహత్తర పురోగతిని సాధించిన సోవియట్ యూనియన్‌ను అభినందిస్తున్నాను.

"రోదసీ ప్రయోగాలద్వారా జరుగుతున్న సాంకేతిక పురోగతి మన భావనా సరళిని మార్చివేస్తున్నది నూతనప్రపంచం ఆవిష్కృతమౌతాను శ్నితి క్రమంగా కష్టలకే ప్రాధాన్యత తగ్గిపోతున్నది.

"ఈ నూతన ప్రపంచం సర్వత్రా శాంతిని సుస్థిరం చేయగలదని ఆశిస్తున్నాను.

రోషన్ అలీఖాన్ భౌతికకాయానికి అంత్య క్రియలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 17

గత దినం అస్తమించిన హైదరాబాదు మాజీ మేయర్ శ్రీ రోషన్ అలీఖాన్ భౌతికకాయానికి నింబోలి అడ్డలోని "దర్గాహజ్రత్ షా ఇబ్రహీమ్ స్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి.

పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెసు పార్టీ సభ్యులు, సాంఘిక కార్యకర్తలతో సహా అనేకులు, కీ. శే. శ్రీ ఖాన్‌కు అంతిమ జోహారులర్పించారు.

నగర కార్పొరేషన్ పక్షానడిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి శ్రీ ఖాన్ భౌతిక దేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు. శ్రీ ఖాన్ గౌరవార్థం నగర కార్పొరేషన్ కార్యాలయాలను నేడు మూసివేశారు,

శ్రీ ఖాన్ వయస్సు 35 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

శ్రీ బనారసిలాల్ గుప్తా అధ్యక్షతన నగర కార్పొరేషన్ స్థాయి సంఘం నేడు సమావేశమై శ్రీ ఖాన్ మృతిపట్ల గాఢమైన సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం చేశారు.

"ఇంత చిన్న వయస్సులో ఆయనకు

(మిగతా 6వ పేజీలో)

బ్రహ్మపుత్ర వరద మట్టం తగ్గుముఖం

గౌహతి, జూన్ 17 (పి.టి.ఐ.)

బ్రహ్మపుత్ర నది నీటి మట్టం ఈ ఉదయం గౌహతివద్ద మూడు అంగుళాలు తగ్గింది. అయితే ఇంకా అది ప్రమాదస్థాయి అయిన 160 కి మూడు అంగుళాలకు పైగానే ఉన్నది.

కామరూప జిల్లాలో బార్‌పేటకు దక్షిణంగా ఉన్న బహోరి గ్రామానికి వేగమైన నదీ ప్రవాహ కారణంగా ముంపు ఏర్పడుతున్నది.

నదీ ప్రవాహం అతివేగంతో బహోరి గ్రామాన్ని సమీపిస్తున్నదని, గ్రామానికి మధ్య ఉన్న దూరం తొమ్మిది వందల అడుగులు మాత్రమేనని కామరూప్ జిల్లా డిప్యూటీకమీషనర్ శ్రీ హెచ్. సి. త్రివేది పి.టి.ఐ. విలేఖరికి చెప్పారు. గ్రామంలో ఉన్న ఆరువందల కుటుంబాలు తక్షణం ఖాళీచేసి వెళ్ళిపోవటానికి సదమై ఉండాలని ప్రభుత్వం హెచ్చరించింది బ్రహ్మపుత్ర నీటి వెల్లువ ముంపు ప్రమాదానికి గురికానున్న గ్రామాల్లో బహోరి రెండోది తరాబరి అనేమరో గ్రామం

నెల రోజులకు పూర్వమే ప్రవాహంలో మునిగి పోయింది.

నదీ ప్రవాహం ఎప్పుడు ఏమార్గం గుండా పోతుందో తెలియని కారణంగా ముంపునుండి గ్రామాలను రక్షించటానికి అవసరమైనచర్యలు తీసుకోలేకపోతున్నట్టు శ్రీత్రివేది చెప్పారు.

అయినప్పటికీ, గ్రామంలోని ఆరువందల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయటానికి ఏర్పాట్లన్నీ చేసినట్టు అయన వివరించారు.

బ్రహ్మపుత్ర ఉపనదులతో సహా, ప్రాంతంలోని అన్ని చిన్న నదులు కూడా చాలా ఉధృతంగా ఉన్నట్టు జిల్లాలోని ఇతరప్రాంతాలనుండి వచ్చిన సమాచారం వల్ల తెలుస్తున్నదని డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు,

జిల్లాలోని ఒక ప్రాంతంలో నదీజలం కట్టతెంచుకుని నాలుగు అయిదువందల ఎకరాల పంట పొలాలను కప్పివేసినట్టు అయన చెప్పారు.

ఈలోపల, వరదవల్ల కలిగేప్రమాద పరిస్థితికైనా ఎదుర్కొటానికి సంసిద్ధంగా ఉండాలని జిల్లాలోని సబ్‌డివిజనల్ కలెక్టర్లను, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లను డిప్యూటీ కమీషనర్ హెచ్చరించారు.

పొద్ది రోజులవరకూ అవసరమైన బియ్యం, పశువులమేత కూడా నిలవజేసి వుంచవలసిందిగా ఆఫీసర్లను కోరారు.

వరదచే బాధితులై ప్రజల సహాయార్థం వీరైనంత ఎక్కువ సంఖ్యలో పడవలనుకూడా సమకూర్చటానికి ఏర్పాట్లు చేశారు.

ప్రొఫ్యూమో ఉదంతంపై కామన్స్ చర్చ

"గౌరవ ప్రదంగానే వ్యవహరించానన్న నమ్మకం నాకుంది"

ప్రతిపక్ష నాయకుని తీవ్ర దాడికి మాక్మిలన్ సమాధానం

లండన్, జూన్ 17 (రాయిటర్)

మోడల్ గరల్ క్రిస్టిన్ కీలర్‌ను తన ప్రియుడు యుద్ధమంత్రి జూన్ ప్రొఫ్యూమోనుండి రహస్యమాచారంలాగవలసినదిగా కోరడం జరిగినట్టు తెలిపే రెండు రిపోర్టులను భద్రతాధికారులు తనకు పంపలేదని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు కామన్ సభలో చెప్పారు.

ప్రధాన మంత్రి ఈ తప్పిదాన్ని అంగీకరించడంతో ప్రొఫ్యూమో ఉదంతంలో జాతి భద్రతతో చెలగాట మాడాడని ఆరోపిస్తూ ఆయనపై తీవ్రదాడి జరిపిన లేబర్ ప్రతిపక్ష సభ్యులు నిట్టూర్పులు వదిలారు.

ఆ రిపోర్టులను తనకు పంపక పోవడంలో భద్రతాధికారుల ఈ తప్పు "చాలా దురదృష్ట కరమైన"దని ఆయన వర్ణించారు.

భద్రత దళాధిపతి ఆ రిపోర్టులను పెద్ద ప్రాముఖ్యం ఉన్నవి కావని భావించారన్నారు.

అమెరికానుండి పశ్చిమ జర్మనీకి పత్రాలు అందజేసే విషయమే రహస్య సమాచారాన్ని సేకరించ వలసినదిగా తనను కోరినట్టు గత జనవరిలో కీలర్ ఎవరికో చెప్పినదని ప్రధాని వెల్లడించారు.

ఆమెకు, సోవియట్ రాయబార కార్యాలయంలో సైనికాధికారి యు తంత్ర మంత్రి ప్రొఫ్యూమోను పరిచయం చేసిన డాక్టర్ స్టెఫన్ వార్డీ ఆ మెను ఈ సమాచార సేకరణకై కోరాడని అయితే ఆమె ఆ కోరికను తీర్చలేదని ప్రధాని వెల్లడించారు.

తర్వాత గత మార్చిలో పశ్చిమ జర్మనీ వారికి అణు బాంబులు ఎప్పుడు ఇవ్వడం జరుగుతుందో ఆ సమాచారం సేకరించాలని ఎవరో ఆమెను కోరారు.

తన రాజకీయ జీవితానికై పోరాడు

(మిగతా 6వ పేజీలో)

మూడు మైళ్లకు తక్కువ దూరంతో రోదసీ జంట భూ ప్రదక్షిణాలు

మాస్కో, జూన్ 17 (రాయిటర్)

రోదసీ జంట-వాలెరీ బైకోవ్‌స్కీ, వాలెంటినా "వాల్యా" తెరెష్కోవా-నిన్న వాల్యా మొదటిసారి భూప్రదక్షిణం చేసినప్పుడు ఒకరి కొకరు మూడు మైళ్ళకు తక్కువ దూరంలో ఉన్నారని మాస్కో రేడియో నేడు ప్రకటించినది.

వేర్వేరుగా తమ నౌకలలో 28సార్లకు పైగా భూప్రదక్షిణాలు చేసిన తర్వాత నేడు వారు రేడియో ద్వారా ఒకరితో ఒకరు మాట్లాడు కుంటున్నారు. రాత్రి పూట గాఢనిద్ర అనంతరం కులాసాగాను, ఆరోగ్యంగాను ఉన్నారు.

మాస్కో రేడియో తన వ్యాఖ్యానంలో నేడు ఈ విధంగా పేర్కొన్నది: అంతరిక్షంలో రెండు నౌకల సమాగం సంభవమే. సమాగ స్థలాన్ని కూడా తెల్పవచ్చు .... 32 వ ప్రదక్షిణం (వాల్యా రోదసిలో కక్ష్యలోకి ప్రవేశించే సరికి బైకోవ్‌స్కీ పూర్తి చేసిన ప్రదక్షిణాల సంఖ్య).

బైకోవ్‌స్కీ నేడే నేలకు దిగిరావచ్చు

(టోక్యోలో పోస్టాఫీసు రేడియో పరిశోధనా సంస్థకు చెందిన డాక్టర్ జ్యోషియాకినస్ దాగతంలో అన్ని రోదసీ నౌకలను వాటి భూప్రదక్షిణ సమయం 88 నిమిషాలకన్న తగ్గకముందే నేలరుదిరింపడం జరిగిందని, అందువల్ల బైకోగౌప్యూ నేటి రాత్రి భూమికి దిగిరావచ్చునని అన్నారు.)

తొలి ప్రదక్షిణంలో ఈ సారి సాధించిన ఐదుకిలోమీటర్ల సాన్నిహిత్యం గత ఆగస్టులో ఆండ్రియస్ నికొలయేవ్ పావెల్ పోపోవిచ్‌ల మధ్య సాధించిన 65 కిలో మీటర్ల (సుమారు నాలుగు మైళ్ళకు సాన్నిహిత్యంపై మెరుగుదలగా భావించ వచ్చు, ఆ తర్వాత ఆ "రోదసీ కవలల" మధ్య దూరం మూడు వేల కిలోమీటర్లకు పెరిగినది. చివరకు వారి నౌకలు అరు నిముషాల తేడాతో నేలపై దిగినవి.

హాలంటి నా నేటి ఉదయం

(మిగతా 6వ పేజీలో)

కృశ్చేవ్‌కు రాష్ట్రపతి అభినందన సందేశం

మాంచెస్టర్, జూన్ 17 (పి.టి.ఐ.)

వ్యోమగామిని వాలెంటినా తెరిష్కోవా సాధించిన "అ సామాన్య విజయాన్ని" పురస్కరించుకుని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్‌కు అభినందన సందేశం పంపారు.

సెలకు రెండు లక్షల టన్నుల చక్కెర విడుదల

కొరత నివారణకై కేంద్ర ప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, జూన్ 17 (యు.ఎన్.ఐ.)

దేశంలో తీవ్రంగా ఉన్న చక్కెరకొరతను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం వచ్చే ఐదు మాసాలవరకు ప్రతి నెలా రెండు లక్షల టన్నుల చక్కెర విడుదలచేయడానికి నిశ్చయించింది.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఏ. యం. థామస్ పై విధంగా ప్రకటించారు.

ఫ్యాక్టరీలనుండి దేశంలోని అన్ని ప్రాంతాలకు చక్కెర రవాణాకు లభిక ప్రాధాన్యమియవలసి ఉంటుందని, విదేశాలకు ఎగుమతి చేయడంకంటే దేశంలో కరవుకాకే ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించారు

ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ విదేశ పర్యటనలనుండి తిరిగివచ్చిన తరువాత చక్కెర పరిస్థితినిగురించి చర్చించడానికి మరో కార్యవర్గ సమావేశం ఏర్పాటుచేయడం జరుగుతుందని ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

అన్ని రాష్ట్రాల చక్కెర అవసరాలను తీర్చడానికి సరిపోను సరసరాలు ఉండగలవన్న హామీనిచ్చేందుకుప్రభుత్వం తక్షణచర్యలు గైకొంటుందని కూడా శ్రీ థామస్ తెలిపారు. ఏదైనా రాష్ట్రంకోరితే ముందుగానే చక్కెర కేటాయింపులు చేయబడగలవని కూడా ఆయన తెలిపారు.

చక్కెరకొరతకు చెరకుపంట దెబ్బతినడం కారణమట

1962-63 సంవత్సరంలో వ్యవసాయం దేశం మొత్తంమీద దెబ్బతిన్న

(మిగతా 2 వ పేజీలో)

250 వేల టన్నుల చక్కెర, అరటిపళ్ల కొనుగోలుకు జపాన్ ప్రభుత్వ అంగీకారం

టోకియో, జూన్ 17 (రాయిటర్)

భారత ఆహార మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ తమ జపాన్ పర్యటన సందర్భంలో భారతదేశం నుండి చక్కెర అరటిపళ్ళు కొనాలని, పరిసాగు అభివృద్ధికి, మరో వ్యవసాయ కేంద్రాలు నెలకొల్పాలని జపాన్ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పాటిల్ నేడు ఉదయం జపాన్ వ్యవసాయ మంత్రి శ్రీ సెయిషి మిషెమాసాను కలుసుకొన్నప్పుడు పై అభ్యర్థన చేశారని జపాన్ వ్యవసాయ, అటవీ శాఖల మంత్రిత్వ విభాగం ప్రతినిధి తెలియజేశారు.

భారతదేశం నుండి రెండు లక్షల యాభై వేల టన్నుల చక్కెర, అరటిపళ్లు కొనడానికి జపాన్ ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ మిషెమాసా శ్రీ పాటిల్‌కు చెప్పినట్టు ఈ నివేదిత తెలియజేశారు.

శ్రీ పాటిల్ ఏటా భారతదేశంలో 90 లక్షల టన్నులు చక్కెర ఉత్పత్తి చేయబడుతున్నదని, అందులో 85 లక్షల టన్నుల చక్కెర దేశంలో వినిమయం మవుతోందని, రెండు లక్షల 50 వేల టన్నుల చక్కెర అమెరికాకు ఎగుమతి చేయడం జరుగుతున్నదని శ్రీ పాటిల్

(మిగతా6వ పేజీలో)



పంచాంగం

మంగళవార

18-6-1963

శ్రీ శోభకృతు సం॥ర జ్యేష్ఠ బహుళ ద్వాదశి రాత్రి 2-28 వరకు, భరణి రాత్రి 1-2 వరకు వర్జ్యం పగలు 12-1 మొదలు 1-28 వరకు

వ్యాపారస్తులకు:— వెండి బంగారాలు మంది వత్తినూలు తేజి, నూనెదినుసులు మంది తెలుపు ధాన్యాలు తగ్గుదల.

రైతులకు:— నక్షత్రం మంచిదికాదు. దైనందిన కార్యాలు చూచుకొనుట మంచిది.

మంచి చెడ్డలు:— నాటక కళలకు దైనందిన కార్యాలకు సామాన్యంగాఉండును ప్రయాణాలకు అధికారులతో వ్యవహరించుటకు, డబ్బు లావాదేవీలకు, అధికారులను చూచుటకు, హామీలుండుటకు మంచిదికాదు. వకీళ్ళ సలహాలు తీసుకోవచ్చు.

అదృష్ట సంఖ్యలు:— 1-4-9

ఆంధ్రభూమి

మంగళవారం జూన్ 18-63

రోదసీ విహారిణి వాలెంటినా

రోదసిలోకి తొలి మానవుడిని పంపించిన ఘన విజయం రష్యన్లది; ఇప్పుడు తొలి మహిళను పంపించిన ఘనతకూడా వారికే దక్కింది. రాకెట్ విజ్ఞానంలో రష్యన్లు సాధిస్తున్న విజయపరంపరను వర్ణించడానికి విశేషణాలు కరువయే స్థితి వచ్చింది. ఐతే ఒకటి: రష్యన్లయినా, అమెరికన్లయినా దీన్ని మానవుడి విజయంగా భావించాలి. ప్రకృతిపైన మానవుడు సాధిస్తున్న విజయాలివి. బ్రిటిష్ దేశపు అంతర్గ్రహ పరిశోధక సంస్థ ఉపాధ్యక్షుడు కెన్నెత్ గాట్‌లాండ్, రష్యన్ విజయాన్ని ప్రశంసిస్తూ, "రోదసిలోకి ప్రవేశించిన తొలి మహిళ ధైర్యానికి అందరమూ జోహార్లర్పించాలి" అన్నారు. నిఖిల ప్రపంచమూ నిండు హర్షంతో వాలెంటినా తెరెష్కోవాకు నివాళులర్పిస్తుంది. ఆ యిరవై ఆరు సంవత్సరాల యువతి సాహసిక యాత్ర మానవ చరిత్రలోనేకాక బహుశా విశ్వ గ్రహ చరిత్రలోకూడా శాశ్వతంగా నిలుస్తుంది. ఈ నెలాఖరున మాస్కోలో జరుగనున్న అంతర్జాతీయ మహిళల శాంతి సమావేశంలో పాల్గొన్నప్పుడు నారీలోకాని కంతటికీ గర్వకారణ మవుతుంది.

రోదసిలో ఒకేసారి రెండు వేర్వేరు నౌకలలో ఒక స్త్రీ, ఒక పురుషుడూ - పరిభ్రమిస్తున్నారు. పరస్పరం మాటాడుకుంటున్నారు; అభినందనలు తెల్పుకుంటున్నారు. భూతలానికి సుమారు 144 మైళ్ల ఎత్తున భూమిచుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. అంతర్గ్రహయానంలో యిదొక అపూర్వమైన మజిలీ. మానవుడు చంద్రగ్రహంపై దిగి వలస ఏర్పరచే కాలం మరొక పదేళ్లలో రావచ్చునని వైజ్ఞానికులు అంచనాలు వేస్తున్నారు. రోదసీ నౌకలలో త్వరలోనే వంటకూ, స్నానానికీ ఏర్పాట్లుంటాయని రష్యన్లు ప్రకటిస్తున్నారు!

మానవుడి వైజ్ఞానిక విజయం బహుశా ప్రకృతినే ఆశ్చర్య పరుస్తూ ఉండవచ్చు; భావనాశక్తిని మించిన వేగంతో విజయాలను సాధిస్తున్నాడు. కాని - విషాదమల్లా ఎక్కడున్నదంటే అటు ఖగోళాలను అందుకుంటూ యిటు భూగోళానికి చేటు తెచ్చిపెడుతున్నాడు. ఒక చేత్తో అదీ, యింకొక చేత్తో యిదీ! రోదసిని లొంగదీసుకుంటున్నాడు కాని తనను తాను స్వాధీనంలో కి చ్చుకోలేకపోతున్నాడు. అందుకే భూగోళం ఒక వెలగకాయవలె విచ్చిపోవడానికి కావలసినన్ని అణ్వస్త్రాలు తయారు చేసి పెట్టారు. మానవ కుటుంబం రెండువర్గాలుగా చీలిపోయింది. ఉభయులూ అణ్వస్త్రాలు చేత ధరించి ఒకరినొకరు ఉరిమి చూస్తున్నారు. ఏ క్షణానతామసం విజృంభించి, ఒళ్లెరుగని స్థితిలో వాటిని ఒకరిమీదొకరు విసురుకుంటారోనని తక్కిన ప్రపంచం అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని భయపడుతూ నిరీక్షిస్తున్నది. అణ్వస్త్ర నిషేధ సమావేశాలు అనంతగా జరుగుతునే ఉన్నాయి: అంగీకారం కుదరడం లేదు.

రోదసీ యాత్రల ప్రయోగాలపై కోట్లకొద్ది ధనం ఖర్చవుతూంటే ప్రపంచం సంతోషిస్తుందిగాని అంతకు వందరెట్లు ధనం అణ్వాయుధాల ఉత్పత్తి కోసం ఖర్చువుతూంటే భీతి చెందుతున్నది. భూగోళం భస్మీపటలమైతే చంద్రగోళానికు విహరించే వారెవరు మిగులుతారు? కుమారి వాలెంటినా తెరెష్కోవా నేడు రోదసిలో పరిభ్రమిస్తున్నది. సోవియట్ అధినేత కృశ్చేవ్‌తో పాటు నిఖిల ప్రపంచమూ ఆమెను అభినందిస్తున్నది. అలాగే రేపు అమెరికా నుండి మరొక మేరీ జోన్ వియత్తలంలో విహరించవచ్చును. నేటి వాలెంటినా మనుమరాలు భవిష్యత్తులో సుఖంగా జీవించి, మేరీ మనుమరాలితో నేటి సాహసగాథలు స్నేహపూర్వకంగా, గర్వంగా ముచ్చటించుకున్న నాడేకద మానవ వైజ్ఞానిక విజయానికి నిజమైన సార్థకత! అటువంటి బంగారు కాలం వస్తుందా?

వస్తుందనే ఆశిద్దాము. ఈలోపుగా వాలెంటినా తెరెష్కోవాను హృదయ పూర్వకంగా అభినందించుదాము.

బ్రిటన్‌లో దుమారం

ఒక సోవియట్ మహిళ వియత్తలాన్ని అధిగమించి చరిత్ర సృష్టిస్తే, ఒక బ్రిటిష్ విలాసవతి తన సమ్మోహన శక్తితో బ్రిటిష్ మంత్రివర్గాన్ని యించుమించు కూలదోసింది. మిస్ క్రిస్టీన్ కీలర్‌కు కూడా బ్రిటిష్ రాజకీయ చరిత్రలో యివాళ ప్రముఖ స్థానం వచ్చింది. ఆ యువతి వ్యామోహంలో యిరుక్కున్న మంత్రి ప్రోఫ్యూమో ప్రవర్తన కన్సర్వేటివ్ పార్టీ కిప్పుడు ప్రాణ సంకటంగా పరిణమించింది. బ్రిటిష్ రాజకీయాలు కుంఠుకుంటూ మారుతంలో పడి కొట్టుకుంటున్నాయి. ప్రధాని మాక్మిలన్ రాజీనామా చేస్తారా?

భారతీయ కాలమానం ప్రకారం నిన్నరాత్రి బ్రిటిష్ పార్లమెంటు సమావేశంలో మాక్మిలన్ ప్రత్యేక ప్రకటన చేసి ఉండాలి. నేడో రేపో పటం స్పష్టం అవుతుంది. మాక్మిలన్ పట్ల కన్సర్వేటివ్ పార్టీలోనే ప్రతిఘటనఎక్కువైంది. ఇరవై యొక్క సంవత్సరాల వయస్సు గల ఒక విలాసవతి కన్సర్వేటివ్ పార్టీ ప్రతిష్ఠనూ, మంత్రివర్గ ప్రతిష్ఠనూ క్షణంలో మట్టిలో కలిపివేయగలిగింది! వ్యక్తిగతంగా మాక్మిలన్ నిర్దోషి అనీ, జరిగిన శోచనీయ పరిణామాలతో ఆయనకెట్టి ప్రమేయమూ లేదనీ, అందరికీ తెలుసు; కాని, పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థలో, ప్రధానమంత్రి అన్నింటికీ నైతికంగా తానే బాధ్యత వహించవలసి ఉంటుంది. అందుకే మాక్మిలన్ రాజీనామా దాదాపు ఖాయమనే అనుకోవచ్చు. ప్రతిష్ఠకోసం యీ క్షణంలో కన్సర్వేటివ్ సభ్యులు బహిరంగంగా ఆయనను సమర్థించినా, లోలోపల ఒత్తిడి చేస్తున్నారు. బ్రిటిష్ ప్రజాస్వామిక సంప్రదాయాలకూ, మన ప్రజాస్వామిక సంప్రదాయాలకూ ఉన్న వ్యత్యాసం అదే; పాలకవర్గంలో అవినీతిని అక్కడి పార్టీ సభ్యులు సహించరు; ఆ అవినీతి పనితాపరమైనది కావచ్చు, విత్తపరమైనది కావచ్చు. పాతీకత్వం, పరిపాలనలో అన్యాయం— ఏదైనా కావచ్చు. బైటపడితే సహించరు. మన ప్రజాస్వామిక సంప్రదాయాలింకా ఆస్థాయికి రాలేదు. నేటి బ్రిటిష్ రాజకీయాల కల్లోలం నుండి మన పాలకవర్గం గ్రహించవలసింది చాలా ఉంది.

పాలస్తీనా విమోచనకు కృతనిశ్చయం

యెమన్ ఇరాక్ రాజాల అధికారిక సంయుక్త ప్రకటన

బాగ్దాద్, జూన్ 17 (రాయిటర్)

యెమన్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి "సామ్రాజ్య వాదులు" యత్నిస్తున్నారనీ, "యెమన్‌పై ఏ వైపునుండి దాడి జరిగినా ఇరాక్‌పైనే ఆ దాడి జరిగినట్టు" భావిస్తాము అని నేడు ఇరాక్ ప్రకటించింది.

యెమన్ అధ్యక్షుడు అబ్దుల్ సలాల్ మూడు రోజుల పర్యటన అనంతరం ఇరాక్, యెమన్ ప్రభుత్వాలు సంయుక్త ప్రకటన చేసారు.

ఈజిప్ట్, సిరియా, ఇరాక్ సమాఖ్యలో యెమన్ చేరడానికి ఇరాక్ సుముఖత ప్రకటించింది.

అరబ్ ప్రాంతంలోని పాలస్తీనా మొదలైన పరాధీన ప్రాంతాలకు విమోచన కల్పించాలని ఈ రెండు దేశాలు తీర్మానించారు.

శాంతి, సమృద్ధి ఇండియా-సోవియట్ దేశాల ఐక్యాశయాలు

రష్యాలో ఇండియా రాయబారి శ్రీ కౌల్ ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 17 పి.టి.ఐ

ఇండియా—సోవియట్ దేశాలమైత్రి చైనాతో ఇటీవల మనకు వచ్చిన ఘర్షణ వంటి విషమ పరీక్షలకు తట్టుకొని నిలువగలిగిందని సోవియట్ యూనియన్‌లో ఇండియా రాయబారి శ్రీ టి.యన్. కౌల్ నిన్న ఇక్కడ అన్నారు

సోవియట్ యూనియన్‌తో మన స్నేహ సంబంధాలు సోవియట్—చైనా కలయికవల్ల ఏ మాత్రం దెబ్బ పోలేదని, ఇంకా న్యాయానికి చైనా అనుసరిస్తున్న తప్పుడువిధానాలను చూపిస్తూ సరైన దారికి తీసుకురావడానికే చైనాతో సోవియట్ సంబంధాలు ఉపయోగపడవచ్చునని కూడా ఆయన అన్నారు

శాంతి, సమృద్ధిఇండియా,సోవియట్ దేశాల ఉమ్మడి ఆశయాలని తదితర పంచ రాజ్యాలతో ఇండియా సంబంధాలకు కూడా ఈ ఆశయాలే ప్రాతిపదికగా ఉన్నాయని ఆయన అన్నారు.

గత ఐదు సంవత్సరాలలో ఉభయ దేశాల మధ్య వాణిజ్యం అయిదు రెట్లు అభివృద్ధిచెందినదని ఇటీవల కుదిరిన ఒప్పందం వల్ల ఇంకా అభివృద్ధి చెందగలదని ఆయన అన్నారు.

భిలాయ్, సైదేలి, రాంచీ,అంక్లేశ్వరు ప్రాజెక్టు ఇండియా—సోవియట్ మైత్రికి చిహ్నాలని శ్రీ కౌల్ అన్నారు.

ఖాంపాలపై పత్రికల వార్తలు నిరాధారం

నేపాల్ విదేశాంగశాఖ ప్రకటన

ఖాట్మండు, జూన్, 17 (పి. టి. ఐ)

నేపాల్‌లోని ముస్తాంగ్ ప్రాంతంలో ఖాంపాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నారని స్థానిక పత్రికలలో వచ్చిన వార్త పూర్తిగా నిరాధారమని నేపాల్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

ఈ వార్త "తప్పుదోవ పట్టించేదిగా" ఉన్నదని కూడా విదేశాంగ శాఖ పేర్కొన్నది.

ఖాంపాల కార్యకలాపాలలో భారత రాయబార కార్యాలయాధికారులు కొంత మందికి సంబంధం ఉన్నదనా డాన్ని కూడా నేపాల్ విదేశాంగ శాఖ ఖండించింది.

"మిత్ర దేశాలతో స్నేహ సంబంధాలకు హాని కలిగించే ఎట్టి ధోరణి అయినా గర్హనీయమనీ రాయబార కార్యాలయాధికారులపై నింద వేయడం తమ నీయం కాదనీ" విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది,

భారత రాయబార కార్యాలయాధికారి ఒకరు ఇటీవల ఖాంపాలకు డబ్బు పంచిపెట్టారని "మదర్‌లాండ్స్" వార్త పత్రిక నిన్న ఒక వార్తా ప్రచురించింది

రాజకీయ పర్యావలోకనం

కామ్రేడ్ డాంగే పిలుపులోని అంతరార్థం

ఎన్నో గుంట తిరుగుళ్ళ తర్వాత కామ్రేడ్ డాంగే అసలు రహస్యం ఎట్లకేలకు బయలు పెట్టక తప్పలేదు. అంతేమరి—ఆయనను తప్పు అర్థం చేసుకొనడం మన లోపమేగాని ఆయనతప్పిదం ఏమీలేదు ఒక రాజకీయ పార్టీగా పరిశీలించాలేగాని, దానిలో అంతర్గతంగా ముఠాలను ఆధారం చేసుకొని అర్థం చేసుకొన ప్రయత్నించడం పరిహాసాస్పదమైన సంగతి. కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా వున్నంతకాలం వారు కమ్యూనిస్టులే అవుతారు. కమ్యూనిస్టులుగా వున్నంతకాలం అంతర్జాతీయ కమ్యూనిస్టులలో భాగ స్వాములుగా మాత్రమే వుంటారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమంలో భాగంగా ఉన్నంతకాలం మాస్కో పెకింగ్‌లకు భక్తులుగా వుంటారేగాని తదితరంగా వుంటారనుకోవడం ఇతరుల లెలివికక్కువగాని కమ్యూనిస్టు తప్పిదం మాత్రం కాదు. కమ్యూనిస్టులలో కొందరు జాతీయ కమ్యూనిస్టులున్నారని వారికి కామ్రేడ్ డాంగే నాయకుడని యీ మధ్యన మనదేశంలో కొందరు పని పెట్టుకొని భయపడ్డారు.

అట్లాంటి అమాయకా గ్రేసరులకు సహితం కామ్రేడ్ డాంగే హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ మహాసభలో హెచ్చరిక చేశారు. దేశం అత్యవసర పరిస్థితులలో పడి రైనా నమ్మకద్రోహమునకు రెచ్చిపోయిన భారత ప్రజలు దేశీయ కమ్యూనిస్టులను ద్వేషించడంలో ఆశ్చర్యంలేదు. కావున (యుద్ధ కాలంలో చైనాను నిర్మొహమాటంగా సమర్థిస్తే ఎంత ప్రమాదమో గుర్తించి యీ నాయకుడు జాగ్రత్తగా గొంతుకమార్చాడు. యుద్ధ విరమణ వచ్చేసింది పరిస్థితులు మారుతూ వచ్చాయి కాని చైనా ప్రమాదం అల్లానే మిగిలివుందన్న సంగతి అందరూ ఎరిగిందే యుద్ధ కాల ఆర్థిక పరిస్థితులు. అత్యవసర కాలంలో ఉద్భవించే ఇబ్బందులు ప్రజలు విసిగిస్తాయని విజ్ఞులకు తెలియం దేమీ కాదు అల్లా పరిస్థితులు ఒక రేవుకు వచ్చిందాకా ఓపికపట్టిన యీనాయకుడు ఇప్పుడు ప్రభుత్వ వ్యతిరేక పోరాట పిలుపు ఇచ్చేశాడు.

ఇచ్చట మరో సంగతి మరచిపోకూడదు. కమ్యూనిస్టులు ఏ పోరాటమునూ, ఏ చర్యనూ కమ్యూనిజం పేరుతో ప్రారంభించరు. ఏవో ఆరికలోక్కెలు తీసుకుంటారు. ప్రజల పేరుతో ప్రజాక్షేమంకొరకే నంటూ అసంతృప్తి జీవులప్రోగుచేస్తారు. ధరలు తగ్గాలనీ. పన్నులుతగ్గాలనీ, దేశరక్షణకుచందాలివ్వవద్దనీ అంటుంటే అదంతా జరిగితే అంత వరకూ ప్రజలకులాభంగానే కనుపిస్తుంది కదా? అత్యవసర పరిస్థితులలో యీ అల్లరి శత్రువుకు పరోక్షంగా బలం ఇవ్వటమే గదా అని ఎవరయినా అంటే—అన్యాయంగా కనుపిస్తే ఆశ్చర్యమేమివుంటుందంటారు? ఇట్టి ప్రయత్నాలలో ప్రజకు, దేశానికి ప్రయోజనం ఏమీ లేకపోయినా—ప్రజల అసంతృప్తిని రెచ్చగొట్టి క్రమంగా దాన్ని పార్టీ ప్రయోజనాలకు వినియోగిస్తారు. ఇదే కమ్యూనిస్టు పార్టీ తీరు. అదే ఇప్పుడు కామ్రేడ్ డాంగే పిలుపు అమెరికా దగ్గర ఆయుధాలుఅప్పుగాగాని ధర్మంగా కాని తీసుకోకూడదు కొనాలంటే అధిక పన్నులు కొన్ని తప్పవు. అధిక పన్నులూ వెయ్యకూడదు అంటే అర్థం దేశం నిరాయుధంగా నిలవి పోవాలి! అప్పుడు గాని తమ పెద్దన్నలు ఒక్క ఊపుతో దోచుకొని నిరాటంకంగా దేశంలోకొరబడనునీలుపడదు. కామ్రేడ్ డాంగే కేకలో నా కు ధ్వనించిన అర్థం అది కాదని మీరంటారా?

చిత్రావలోకనం

శ్రీ ఏ.ఆర్. కృష్ణ నాటక కళ, దాని రీతులను పరిశీలించి రావడానికి అమెరికావెళ్ళివచ్చారు. ఇంతకుపూర్వం ఈ పని మీదనే వీరు యూరప్ కూడా పర్యటించి వచ్చారు. కృష్ణగారు హైదరాబాద్ వాసులకు సుపరిచితులే ఇండియన్ నేషనల్ థియేటర్ తరపున ఒకప్పుడు మరీ ముమ్మరంగా నాటకాలు వేస్తూండే వారు. "మూడు నాలుగు నెలలకొక నాటకాన్ని కృష్ణ గారెలా వేయించగలుగుతున్నారని ఆశ్చర్యపడుతుండే వాళ్ళం. డబ్బు వసూలుచేయడం విషయంలోకూడా తమషాలు జరుపుతూండే వారు శ్రీ కృష్ణగారు. నాటకం మధ్యలో తెరపడినప్పుడు చల్లగా ఓ రాగితబేసిన నలుగురు పెద్దవారిచేత విరాళాలు వేయించి, ప్రేక్షకుల కందరి దగ్గరికీ రాగిత్తాన్ని తిప్పించేవారు. రూపాయికి తక్కువ కాకుండా అందరూ తప్పనిసరిగా విరాళాలిచ్చేవారు. "మర్యాదగా నలుగుర్నీ పిలిచి, వాళ్ళ మనసులు నొప్పకుండా నవ్వుతూ నిమిషాల మీద విరాళాలు వసూలుచేస్తారు కృష్ణగారు." అని అనుకుంటూ ఉండేవాళ్ళం.

"అంతేకాదు....ఆయన గనుక ఎవరెంత అడ్డుదిడ్డంగా ప్రవర్తిస్తున్నా, నాటకం సరిగా పడకపోయినా ఏవేవో అడ్డంకుల్ని కలుగజేస్తున్నా అందర్నీ కూడగట్టుకుని నాటకం అనేదాన్ని ప్రదర్శించగలుగుతున్నారు" అనేవారు కె. ఎల్. నరసింహారావుగారు అది నిజమే. నాటకం వెయ్యడం అనేది ముఖ్యం. ఇక ఎన్ని చిల్లరగొడవలు వచ్చినా శ్రీ కృష్ణ ఖాతరు చేసేవారు కాదు. వాటినిచీపురు ముల్లుల్ని దులిపినట్టు దులిపేసి ,బుజాల మీద చేతులేసి నలుగుర్నీ దగ్గరకుచేరదీసుకొని నాటకం ప్రదర్శించేవారు. ఆ నేర్పు ఆయనలో ఉంది.

'చాలా మంది ఆయనకు నాటకాలే ఉద్యోగం కాబోలు' అనుకుంటూ ఉంటారు....ఇంకా చేసి ఆయన బొమ్మా హిక నటుడే. ఉద్యోగిగా ఆయన ఇంజనీరు.

వీరు అమెరికాలో పర్యటించి తిరిగి వచ్చిన సందర్భంలో నవ్యనాటక సమితి వారు మొన్న సాయంత్రం వై.ఎమ్.సి.ఎ హాలులో అల్పాహారవిందు ఏర్పాటుచేసి, కృష్ణగారిని సన్మానించారు. నాటకార్యక్రమానికి శ్రీ మామిడిపూడి ఆనందంగారు అధ్యక్షత వహించారు: శ్రీ పోతుకూచి కృష్ణగారినిగురించి ప్రసంగించారు. వేమరాజు నరసింహారావుగారు స్వాగతం చెబితే, వి. ఆనందమోహన్ గారు వందన సమర్పణ కావించారు.

అమెరికాలో ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగి మధ్యలో వేల సంఖ్యనుంచి వందలలో నాటకసమాజాలు పడిపోయాయని, అయితే మళ్ళీ ఇటీవల కాలంలో అక్కడ నాటికెక్కువ ఆదరణ లభిస్తోందని అన్నారు శ్రీ కృష్ణ. అంతేకాకుండ అక్కడ నాటక కళను పోషించేది ప్రభుత్వం కాదట. ఇతరమైన స్వచ్ఛంద సంస్థలేనట. బొమ్మాహిక సమాజాలుకాదు అక్కడివి అన్నీ నిర్దుష్టమైన ప్రొఫెషనల్ ట్రూప్సేనట.

ఇంతవరకూ చూస్తే మన దేశపరిస్థితికి, అమెరికాకు చాలా భేదాలు కనపడుతున్నాయి. మన దేశపరిస్థితి ఇటు అమెరికాకూ చెందదు, అటు రష్యాకూ చెందదు. మనకు ప్రభుత్వమూ చాలా వాటిల్లో కల్పించుకుంటుంది. ప్రయివేటు రంగానికి అవకాశం ఉంది. నాటకం విషయంగాచూస్తే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నటులకు నెలసరి జీతాలిచ్చి పోషించే పృత్తి నాటక సమాజాలు లేవనే చెప్పవలసి వస్తుంది. అలానడపడానికి ఎవరికీ తగిన ఆర్థికస్థోమత లేదు; పోతే సంగీత నాటక అకాడెమీలాంటి ప్రభుత్వ సంస్థలే ఈ బృహత్కార్యాన్ని చేపట్టాలి. ఈ విషయంలోనే మామిడిపూడి ఆనందంగారు ప్రసంగిస్తూ, అకాడమీ మహా ఇస్తే పాతికవేలు. అదికూడా గట్టిగా ఈపనికోసం వినియోగించడానికి ఒప్పుకుంటారో లేదో యింకా తెలియదు. పోతే రవీంద్రభారతి థియేటర్ ఇందుకోసం పాతికవేలు పెట్టడానికి సిద్ధంగా ఉంది అకాడమీవారుకూడా ఇందుకు చేయూతనిస్తే ఇలాంటి వృత్తి నాటక సమాజాన్ని పటిష్ఠంగా నిలకొల్పడానికి వీలవుతుందని అన్నారు. నిజంగానే ఇలాంటిది ఏర్పడినవాడు నాటక కళ బాలవరకు ఉద్ధరించబడడానికి వీలుంది. నటులు కొందరయినా మళ్ళీ జీవనం కోసం మరో ఉద్యోగం చేపట్టవలసిన అవసరం లేకుండా ఇందులోనే తమ పూర్తికాలాన్ని వినియోగించి కొత్త కొత్త ప్రయోగాలను కూడా చేపట్టే వీలుకలుగుతుంది. అలాంటప్పుడు సినిమాలకు మాదిరిగానే తక్కువ రేట్లతో టికెట్లు పెట్టి సామాన్య జనం నాటకాన్ని చూడడానికి అవకాశాలు కల్పించడానికి వీలవుతుంది. ఈ విషయంలో ఆనందంగారు ఒక తమిళ నాటక సమాజం వారి సంగతి చెప్పారు. వారు నాటకానికి అర్ధరూపాయి, పావలా టిక్కెట్టు పెట్టి రోజుల తరబడి నాటకం వేస్తే చాలా డబ్బు వచ్చిందట. ఆ సమాజంలో నెలకు నాలుగు వందల రూపాయల చొప్పున జీతాలిస్తారట అలాంటప్పుడు బాధే ముంది!

మన ఆంధ్రప్రదేశ్‌లో నటులకు ఉత్సాహానికి, ప్రతిభకూ ఏ విధమైన కొరతాలేదు. విటమిన్ "ఎమ్" (మనీ) ఒక్కటే కొరవడుతోంది. నాటకాలకు అదే ఎక్కువగా కావలసి వస్తుంది. ఈ విషయంగా ఆనందంగారు ఒక ఆశా రేఖను ప్రసరింప జేశారు. రవీంద్రభారతి థియేటర్ ఈ పనికి పూనుకుంటోందని వారికి సంగీతనాటక అకాడెమీ తోడ్పాటుకూడా పూర్తిగా ఉంటుందని ఆశిద్దాం.

—(రమాదేవి)

దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ సిబ్బందికి బ్రిటన్‌లో శిక్షణ

లండన్, జూన్ 17

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో పనిచేయడానికి శిక్షణ పొందుతున్న 377 మంది భారతీయ సాంకేతిక నిపుణులలో ఆఖరు అభ్యర్థి శ్రీ హరిహద్ సింగ్ శిక్షణ పూర్తి అయినది. 7 నెలలు శిక్షణ పొందిన జూన్ 6న బొంబాయికి బయలు దేరినారు.

బ్రిటిష్ సంస్థలు కొన్ని కలిసి నిర్మించిన దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంలో పనిచేయడానికి భారతీయ ఇంజనీర్లు ప్రత్యేక శిక్షణ పొందినారు. ఈ 377 మంది శిక్షణ గత అయిదున్నర సంవత్సరాలు జరిగినది. ఈ అభ్యర్థుల ప్రయాణ ఖర్చులనూ ఇతర ఖర్చులనూ కొలంబో సాంకేతిక సహకార పథకం సౌకర్యంతో బ్రిటిష్ ప్రభుత్వం భరించింది.

శిక్షణ పూర్తి అయిన సందర్భంలో కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖ కార్యాలయంలో శ్రీ సింగ్ గౌరవార్థం జరిగిన సభలో కొలంబో ప్రణాళిక శిక్షణ యోగ్యతా పత్రము శ్రీ సింగ్‌కు కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖలో మంత్రి డెడన్‌మైర్ ప్రభువు బహూకరిస్తూ. ఇట్లా చెప్పారు: ప్రయోజనకరంగా జరిగిన కామన్‌వెల్త్ సహకారం ఇది"శిక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో సహకరించిన బ్రిటిష్ సంస్థలకు కృతజ్ఞత చెప్పారు.

బ్రిటన్‌లోనే శిక్షణ

లండన్‌లోని భారత హైకమీషనర్‌కు ఆర్థిక సలహాదారు శ్రీ ఎన్ సి.సేన్‌గుప్త ఇట్లా చెప్పారు పైన పేర్కొనిన సభలో "ఇప్పటి జాబితాలో శ్రీ సింగ్ ఆఖరు అభ్యర్థి యే అయినా దుర్గాపూర్ ఉక్కు కర్మాగారమునకు బ్రిటన్ కొత్తగా పౌ 2,20 00000 లు అప్పుగా ఇచ్చినదికనుక బ్రిటన్‌కు ఇంకా కొంతమంది భారతీయులు శిక్షణకు వస్తారనుకుంటాను. మాకు శిక్షణ సౌకర్యాలను ఏర్పాటుచేసే కేంద్రాలలో ముఖ్యమైనది బ్రిటన్ అని మేము ఎప్పుడూ భావించుతాము."

దుర్గాపూర్ లోనియంత్రాలను విస్తృతం చేయడానికి వినియోగించుతారు, ఇప్పుడు కొత్తగామంజూరైన పౌ2,20 00,000ల అప్పును పాలుకు 10,00,000 టన్నుల నుంచి 16,00.000ల టన్నులకు ఉక్కు ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి వీలుగా జరుగుతున్నది ఈ విస్తరణ.

శ్రీ సింగ్ ఇట్లాచెప్పారు బ్రిటన్‌కు రాక పూర్వం దుర్గాపూర్‌లో మూడు సంవత్సరాలు పని చేశాను. అక్కడికి తిరిగి వెళ్ళనితరువాత కార్ఖానా పర్యవేక్షకుడుగా పనిచేస్తాను ఆ పని శిక్షణ పొందాను.

దుర్గాపూర్ శిక్షణ పథకంలో నన్ను హిత సంబంధం ఉన్నవారందరూ—సాంకేతిక సహకారశాఖ ప్రతినిధులూ, బ్రిటిష్ ఇనుము, ఉక్కు సమాఖ్య ప్రతినిధులూ, హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ ప్రతినిధులూ, ఇండియన్ స్టీల్ అండ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులూ, బ్రిటిష్ కౌన్సిల్ ప్రతినిధులూ వచ్చారు సత్కారసభకు.

వైద్యావసరాలకు మూలికలు

సోటియా, జూన్ 17

అనుకూల వాతావరణం, చక్కటి భూసార పరిస్థితులున్నందువల్ల బల్గేరియాలో దాదాపు 100 నుండి 110 రకాల మూలికలను పెంచవీలవుతున్నది. ప్రాణులు, వ్యాధుల చికిత్సలకు ఉపకరించే మూడు వందల రకాల మూలికలను ఈ దేశంలో పెద్ద ఎత్తున పెంచవచ్చునని అభిప్రాయ పడుతున్నారు గడిచిన సంవత్సరం బల్గేరియా వాణిజ్య సంస్థలు దేశపు వివిధ ప్రాంతాలనుండి 8,000 టన్నుల మూలికలను భరీదు చేశాయి వీటిలో ఐదింట నాలుగు వంతులు విదేశాలకు ఎగుమతి అయినాయి. మూలికల ఎగుమతిలో ప్రపంచంలో ప్రధాన స్థానం బల్గేరియాదే.

శిక్షణ పొందాడు

దుర్గాపూర్ శిక్షణ పథకంలో నన్ను హిత సంబంధం ఉన్నవారందరూ—సాంకేతిక సహకారశాఖ ప్రతినిధులూ, బ్రిటిష్ ఇనుము, ఉక్కు సమాఖ్య ప్రతినిధులూ, హిందుస్థాన్ స్టీల్ లిమిటెడ్ ప్రతినిధులూ, ఇండియన్ స్టీల్ అండ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులూ, బ్రిటిష్ కౌన్సిల్ ప్రతినిధులూ వచ్చారు సత్కారసభకు.

రుమేనియా విమాన ప్రమాదంలో 27 మంది మృతి

వియెన్నా జూన్ 17 (ఎ. ఐ)

రుమేనియా విమానం నిన్న హంగేరీ అగ్నేయప్రాంతంలో కూలిపోగా, ఆ విమానంలో ఉన్న 27 మంది పశ్చిమ జర్మనీ టూరిస్టులు హతులై ఉంటారని అనుమానిస్తున్నారు.

రుమేనియా విమానసంస్థకు చెందిన ఈ విమానం మ్యూనిచ్‌నుండి బుకారెస్టుకు వస్తుండగా హంగేరీలో ప్రమాదం సంభవించినదని రుమేనియా ప్రభుత్వ నిర్వహణలో విమానసంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.

తమకు తెలిసినంతవరకు ఈ విమానంలో 27 మంది పశ్చిమజర్మనీ టూరిస్టులు ఉన్నారనీ వారిలో ఎందరు క్షేమంగా బ్రతికి బయటపడినదీ తెలియలేదని ఆ ప్రతినిధి చెప్పారు.

ప్రయాణీకులందరు మృతిచెందినట్టు ధృవపడని తొలివార్తలు పేర్కొంటున్నాయి.

బ్రహ్మపుత్ర నీటిమట్టం పెరుగుదల

గౌహతి, జూన్ 16 (పి.టి.ఐ.)

గౌహతివద్ద బ్రహ్మపుత్రానది మట్టం ఈ ఉదయం ప్రమాద సూచిని అధిగమించింది నది మట్టం, ప్రమాదస్థాయి అయిన నూట అరవై అడుగులకు ఆరంగుళాలపై ఉంది. నిన్న ఇది 159 అడుగులవరకు ఉన్నది.

రాష్ట్ర వరద నిరోధక నిబ్బంది, నది ఒడ్డు అంతటా అప్రమత్తులుగా ఉన్నారు. అహర్నిశలు నీటిమట్టం పెరుగుదలను అత్యంత జాగ్రత్తగా పరిశీలించటానికి అవసరమైన అన్నిచర్యలుతీసుకున్నారు.

పగటిపేళ నది ప్రవాహమట్టంఇంకా పెరిగింది. సాయంత్రం అయ్యేటప్పటికి ప్రవాహం ప్రమాదస్థాయి 160 కి పైన ఏడు అంగుళాలు మేరకు పెరిగింది.

ఇక్కడ నర్సాలు బాగా కురుస్తున్నాయి. ఆకాశం అంతా మేఘావృతమైఉంది.. ఇంకా వానలు కురుస్తాయని భావిస్తున్నారు.

కొహిలి, కిలింగ్, జమున, బార్పాని నదులలోని నీటిమట్టం బాగా పెరుగుతున్నట్టు నౌగాంగ్ నుండి ఈ రాత్రి పొద్దుపోయిన తర్వాత అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. ఈనదులలోని వరదనీరు పల్లె ప్రాంతాల్ని జోరిజన్, జమునాముఖ్, కాంపూర్‌లోని కొంత ప్రదేశం, గోరుబాత్, జరాబరి. పోహోరి ప్రాంతాలలోని అనేక గ్రామాలను ముంచివేసినట్టు కూడా వార్తలు అందాయి.

పల్లెప్రాంతాలలోని వరద బాధితులు తమపశువులతో సహా, ఎత్తైన ప్రదేశాలలో రోడ్లపక్కన తాత్కాలిక ఆవాసాలను కల్పించుకుని తలదాచుకుంటున్నారు.

పి.డబ్ల్యు.డికి వంతాయితీలకు సంబంధించిన కొన్నిరోడ్లు దెబ్బతిన్నాయి. వరదబాధిత ప్రాంతాలనుండి వచ్చిన సమాచారం ప్రకారం బాగాఎదిగిన పంట అం

నథులావద్ద ఇండియా కట్టడాలు నిర్మించలేదు

వాటి తొలగింపు గురించి చైనా ఆరోపణ కేవలం అభూతకల్పనేనని విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ.)

ఈ మధ్య భారత సైనికులు పారలు. గడ్డపారలతో కొందరు సిక్కిమ్-టిబెట్ సరిహద్దులో నథులాను దాటి చైనా ప్రాంతంలోకి వెళ్లి ఇదివరకు తాము నిర్మించిన సైనిక కట్టడాలని పడగొట్టి వచ్చారన్న చైనీస్ ఆరోపణను విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు.

ఈ ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని అంటూ ఆ ప్రతినిధి ఇంతకు ముందు చైనాకు భారత ప్రభుత్వం వ్రాసిన ఒక లేఖలో నథులా సమీపంలో ఇండియా చైనా ప్రాంతంలో ఎన్నడూ ఇటువంటి రక్షణ కట్టడాలను నిర్మించలేదని తెలియ పరచడం జరిగిందనికూడా తెలిపారు.

భారత సరిహద్దుపై తమ దళాల కేంద్రీకరణను కొనసాగిస్తున్నందు కు పక్షనా కారణం చూపడమే బహుశా చైనా చేసిన ఈ తాజా ఆరోపణలక్ష్యం కావచ్చునని ఆ ప్రతినిధి అన్నారు.

సాంద్రతర వ్యవసాయ అభివృద్ధి ప్రణాళిక

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ, జూన్ 17

సాంద్ర వ్యవసాయ పథకంక్రింద యీ సంవత్సరం కృష్ణా జిల్లాలోని 18 బ్లాకులక్రింద మూడు లక్షలు యకరాలపై చిలుకు సాగుబడిలోనికి వచ్చినాయి. ఇది 18 బ్లాకుల విస్తీర్ణంతోను చాదాపు 40 శాతం వుంటుంది. ప్రభుత్వం. 24 బ్లాకులకు స్కీమును మంజూరు చేసింది.

సలైశాతం యకరాలలోను, 2,80 354 యకరాలలో ధాన్యము. 7,200 యకరాలలోను చెరుకు 1 888 యకరాలలో అరటి, కూరగాయలు 190 యకరాలలో అరటి 20,480 యకరాలలో జొన్న 11,500 యకరాలలో వేరు శెనగ, 350 యకరాలలో జొన్నలు 470 యకరాలలో ప్రతి అవుతాయి.

ఈ ప్రణాళికక్రింద ధాన్యం ఉత్పత్తి 30 శాతం వృద్ధి యౌతుందని. దీనిక్రింద రు30 00,000లు వ్యయ మౌతుందని అంచనా వేశారు.

తోట్లవల్లూరు, గొల్లపూడి, అవనిగడ్డ. చల్లపల్లి కూచిపూడి, బంటుమిల్లి. గూడూరు, గుడివాడ, మోటూరు, ఘంటవల్లి కైకలూరు, వీరవల్లి గన్నవరం, మైలవరం, కంచికచర్ల, విస్సన్నపేట, ఉయ్యూరు పామర్రు బ్లాకులలో 2550 గ్రామాలు యీ స్కీము క్రిందికి వస్తాయి.

శాఖాధికారుల సలహానుసరించి రసాయనిక ఎరువులు సరఫరా చేస్తారు రైతులకు మంచి విత్తనములకు మణుగునకు రెండు రూపాయలు అదనంగా యిస్తారు: ప్రతి బ్లాకునకును 70 మణుగుల క్రిమి సంహార కౌషధములు, వ్యవసాయ పరికరములు పైరు రక్షణ సాధనములు ప్రభుత్వం సరఫరా చేస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బ్లాకునకు రు 10. 000లు రికరింగ్, వ్యయం క్రింద రు6 800లు యితర ఖర్చులక్రింద మంజూరు చేసింది.

భూములకు ఎరువులక్రింద ప్రభుత్వం సమితులకు రు5 50,000లు రుణం యిచ్చింది పరికరాలక్రింద రు2000.లు ప్రభుత్వం మంజూరు చేసింది ఇవిగాక ప్రభుత్వం రు2 లక్షలు తక్కావీ రుణములక్రిందను విత్తన ములకు ఎరువులకు రు52,000లు ఆయిల్ యింజనులకు, రు75,000 క్రిమి సంహారపు క్రియలకు మంజూరు చేశారు.

యినుమురాయి, ధరల సవరణకు విజ్ఞప్తి

గనుల యజమానుల సమావేశ తీర్మానం

కలకత్తా జూన్ 17 (పి.టి.ఐ.)

దేశంలో పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడేటట్టుగా, యినుము రాయికి సరసమైన ధరలు నిర్ణయించటానికి ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తూర్పు మండలంలోని ఇనుప గనుల యజమానుల సమావేశంలో నిన్న యిక్కడ తీర్మానించారు

ఈ కమిటీ అంతర్జాతీయ యినుము ధరను నిర్ణయించాలని మరొక తీర్మానం చేశారు ఇండియా దేశపు ఇనుమునకు యఫ్. ఒ బి ధరను తగ్గించటానికి ప్రయోజనకరమైన మార్గములు అన్వేషించటం యీ కమిటీ బాధ్యతలలో నొకటి

స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ 1957వ సంవత్సరంలో నిర్ణయించిన యినుపరాయి ఖరీదును నేటి వ్యయపరిస్థితుల దృష్ట్యా పెంపుచేయాలని మరొకతీర్మానం చేశారు.

అగ్ని ప్రమాదంలో ఇద్దరు పిల్లల మటుమాయం

వాగులపల్లిలో 236 ఇళ్ళు దగ్ధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17.

తూర్పుగోదావరి జిల్లా వాగులపల్లి గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో అయిదేళ్ళ పిల్లలు ఇద్దరు మరణించినట్టు అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో 236 ఇళ్ళు దగ్ధమైనాయి.

ఈ నెల 9వ తేదీ సంభవించిన అగ్ని ప్రమాదంలో 95వేల రూపాయల ఆస్తికి నష్టం వాటిల్లినదని ఇక్కడకు అందిన అధికార వార్తలు పేర్కొంటున్నాయి.

ఈ ప్రమాదం తర్వాత ఇద్దరు పిల్లలు కనిపించడం లేదు. వారు, అగ్నిజ్వాలలకు ఆహుతిఅయి ఉంటారని తల్లిదండ్రులు అనుమానిస్తున్నారు.

ఈ పిల్లలు మంటలలో కాలిపోయిన సూచనలుకూడా లేవు.

ఈ విషయం దర్యాప్తు కొనసాగుతున్నది.

మీనాకుమారి ఇంట్లో వజ్రపుటుంగరం, 23వేల నగదు చోరీ

బొంబాయి, జూన్ 17 (పి.టి.ఐ.)

సుప్రసిద్ధ సినీతార శ్రీమతి మీనాకుమారి ఇంటి నుండి ఒక వజ్రపుటుంగరం 23వేల రూపాయలు నగదు దొంగతనమైనట్టు పోలీసులు నేడు తెలిపారు

మీనాకుమారి, ఆమె భర్త నిర్మాత కమల్ అమ్రోహి ఇంటిలో పడక గదిలోని అల్మారాలో ఉన్న ఈ వస్తువులు పోయినట్టు నిన్న రాత్రి బయట పడినది ప్రొద్దునే స్టూడియోలో పనిపై వెళ్ళుటప్పుడు వారు పనిమనిషికి ఇంటి తాళం చేతులు ఇచ్చి వెళ్ళారట పనిమనిషి జాడ తెలియటం లేదు.

పౌరహక్కులసంఘ నాయకత్వానికి చార్లెస్ ఎవర్స్ నియామకం

జాక్సన్. మిస్సిసిపి, జూన్ 17 (ఎ. పి.)

శ్రీ చార్లెస్ ఎవర్సు (చికాగో)ను మిస్సిసిపిలో పౌరహక్కుల సంఘ నాయకుడుగా ఎన్నుకున్నారు ఆయన సోదరుడు మెడ్గార్ ఎవర్స్‌ను హత్యచేశారు,

శ్రీ చార్లెస్ ఎవర్స్, ఆసోసియేషన్ పెనుద్వారా ఒక ప్రకటనచేశారు. దానిలో యిలా వుంది:

"కొన్ని సంవత్సరాలక్రితం నాసోదరుడు, నేను కలసి చేసుకున్న ఒప్పందాన్ని ఫలప్రదం చేయటంలో నా హృదయంలో దురుద్దేశ్యంలేదు, సర్వ మానవ సమానత్వంకోసం కృషిచేస్తాను.

రంగుజాతి ప్రజల అభివృద్ధికోసం ఎర్పడిన నేషనల్ అసోసియేషన్ ప్రతినిధి ఒకరు. ఇరర్స్ నియామకంతాత్కాలికమైనదని శాశ్వత ఫీల్డు డైరెక్టరుగా తరువాత మరొకరిని ఏర్పాటు చేస్తారని, అన్నారు,

ప్రజాసేవే ప్రథమ కర్తవ్యం

సిబ్బందికి పోస్ట్‌మాస్టర్ జనరల్ ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు జూన్ 17

అధికారులకు తదితర ఉద్యోగులకు మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాలను మెరుగు పరచాలన్న విషయం ప్రభుత్వానికికూడా తెలిసిన విషయమేనని అయితే నైతికనియమావళిలోని ప్రధాన అంశం ప్రతివారూ సాధ్యమైనంత ఎక్కువగా దేశానికి సేవచేయటమేనని గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ సారంగపాణి ఉద్ఘాటించారు. తంతి తపాలాశాఖ ఉద్యోగుల సంస్థ (ఆంధ్రసర్కిల్) ఏర్పాటు దవ వార్షిక సంయుక్త మహాసభలకు శ్రీ సారంగపాణి ప్రారంభం జరుపుతూ పై విధంగా అన్నారు. శ్రీ ఎస్. ఎల్. నరసింహం అధ్యక్షత వహించారు మహాసభలు విజయవంతంగా జరగాలని కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, రాష్ట్రమంత్రులు శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి. వి జి రాజు ఎ. వెంకటరామయ్య పంపిన సందేశాలను ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ డి. పురుషోత్తమరాజు చదివి వినిపించారు. ఆహ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ధరల, పెరుగుదలను ఆరికట్టాలని, జీవన వ్యయానికి అనుగుణంగా కరువుభత్యాన్ని పెంచాలని విజ్ఞప్తి చేశారు,

తంతి తపాలాశాఖలో సిబ్బందిని పెంచటం మొదలైన సాధనాలద్వారా శాఖ విధుల నిర్వహణలు సమర్థవంతంగా చేయాలని, సలహాసంఘంలో కూడా తంతి తపాలా సిబ్బందికి ప్రాతినిధ్యం ఉండాలనికూడా ఆయన సూచించారు.

ఈ సంఘంవల్ల ఏదైనా ప్రయోజనం అంటూ జరగవలసి ఉంటే, జిల్లాల స్థాయిలూ కూడా సంఘాన్ని స్థాపించటం అవసరం.

మన ఆర్థిక స్థితిగతులు, జీవనపరిస్థితులదృష్ట్యా అసంబద్ధములైన కోరికలు సిద్ధాంతరిత్యా తప్పుఅని పోస్టుమాస్టర్ జనరల్ అన్నారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. నరసింహం మాట్లాడుతూ సిబ్బందికి, అధికారులకు మధ్య సుహృద్భావం మూలంగా విధి నిర్వహణలో సామర్థ్యం కూడా పెంపొందగలదని, ఆ కారణంగానే, ఈ ఉభయులమధ్య హృదయపూర్వకమైన సంబంధాలను అభివృద్ధి చెయటానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

శ్రీయుతులు ఓంప్రకాశ్ గుప్తా, కె. రామమూర్తి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

దక్షిణాఫ్రికా గని ప్రమాదంలో 21 మంది మృతి

జొహాన్నస్‌బర్గ్, జూన్ 17 (ఏ పి)

ఇక్కడకు 80 మైళ్ళ దూరంలో గ్రూట్ విల్ బంగారు గనులలో కప్పుకూలగా 11 మంది గని కార్మికులు హతులైనారు మరి పదిమంది మరణించి ఉంటారని కూడా అనుమానిస్తున్నారు.

భూగర్భంలో బాలుగుపేల అడుగులోతున నిన్న ఈప్రమాదం సంభవించింది మరణించినవారిలో ఇద్దరుతెల్ల వారు తక్కినవారు ఆఫ్రికనులు.

అర్జెంటైనాలో తుఫాను

బ్యూనస్ అయిర్స్ (అర్జెంటైనా) జూన్ 17 (ఏ.పి.)

పెనుగాలితో కూడిన అధిక వర్షాల ఫలితంగా బ్యూనస్ అయిర్స్ నగరంలో నిన్న భవనాలకు కమ్యూనికేషన్లకు లక్షలాది డాలర్ల నష్టం వాటిల్లింది.

ఒక భవనం కూలిపోయిన సందర్భంలో పన్నెండేళ్ళ బాలుడు మరణించాడు.

నౌకలు విమానాల రాకపోకలను నిలిపివేసారు రోడ్డు రాకపోకలకు కూడా అంతరాయంఏర్పడింది.

నిరుద్యోగులైన స్వర్ణకారులకు ఉపాధి కల్పన

బొంబాయి, జూన్ 17

బంగారు కంట్రోల్ బోర్డు యిక్కడ యీ నెల 14,15 తేదీలలో శ్రీ జి. వి. కోటక్ అధ్యక్షత క్రింద సమావేశమయింది. బంగారం కంట్రోలు ఉత్తర్వు నిర్వహణను స్థూలంగా సమీక్షించి యీ విషయమై ప్రజలవద్దనుంచి వచ్చిన వివిధ సూచనలను యీ బోర్డు పరిశీలించింది

బంగారం కంట్రోలు ఉత్తర్వు ఫలితంగా స్వర్ణకారులలో ఏర్పడిన నిరుద్యోగసమస్య తీవ్రతను గురించీ, నిరుద్యోగులైన స్వర్ణకారులకు ఉపాధి కల్పించే విషయాన్ని గురించీ కూడా యీ బోర్డు చర్చ జరిపింది.

అఖిలభారత స్వర్ణకార సంఘం ప్రతినిధులు యీ బోర్డు సభ్యులను కలుసుకుని, తమ కష్టాలను వివరించారు.

"శ్రీ బాసిరెడ్డి ఆరోపణలపై హైకోర్టు న్యాయమూర్తిద్వారా విచారణ జరిపించాలి"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 16

స్వతంత్ర శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య నేడు ఒక పత్రికా ప్రకటనచేస్తూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ నిర్వహణ గురించి మాజీ చైర్మన్ శ్రీ పి. బాసిరెడ్డి చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని పిటిషన్ ఒక హైకోర్టున్యాయమూర్తి ద్వారా లేక ఆ పోలీసుగల మరొకరి ద్వారా విచారణ జరిపించడం అవసరమని పేర్కొన్నారు.

ఆయన తమ ప్రకటనలో ఇంకాఇలా పేర్కొన్నారు:

"కార్పొరేషన్ వ్యవహారాలను గురించి శ్రీ బాసిరెడ్డి ప్రభుత్వముచేసిన ప్రకటనలు పరిశీలించినవారికెవరికైనా, ఇలాంటి సంస్థలకు నిజంగా ఎంత వరకు స్వయం నిరపేక్షాధికారముందో తేలిపోతుంది. పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుని కాలపరిమితి అయినను నియామకం చేసినప్పుడే నిశ్చయించకుండా ఇప్పుడు నిశ్చయించి కాలపరిమితి పూర్తి అయింది; తొలగిపొమ్మనడం పూర్తిగా అన్యాయం. మునిసిపాలిటీలకు కూడా అయిదు సంవత్సరాల కాలపరిమితి నిశ్చయిస్తున్న ఈ రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ వంటి సంస్థల అధ్యక్షులు డైరెక్టర్ల కాలపరిమితి సంవత్సరం వరకే పరిమితం చేయడం వింతగా ఉంది, అసలు ఈ కార్పొరేషన్ స్థాపన దాని అధ్యక్షుడు ఇతర డైరెక్టర్ల నియామకం మొదలైన విషయాల గురించి ప్రభుత్వం ఇంతవరకు జారీ చేసిన ఉత్తర్వులను, జీ.వో. లను వెంటనే వెల్లడించడం అవసరం."

వ్యవసాయంలో టీచర్లు, విద్యార్థులకు శిక్షణ

సీమా సెమినార్ సిఫార్సులు

సిమ్లా, జూన్ 17 (పి.టి.ఐ.)

ఉపాధ్యాయులు సక్రమ నిర్మిత పరిణాళిక ననుసరించి గ్రామీణ ప్రాంతాలలోను ప్రైవేటు కమతాలలోను పర్యటించాలని వ్యవసాయ, పశు విద్యల సెమినార్‌లో సలహాయిచ్చారు అఖిల భారత సెమినార్ యిక్కడ నిన్నటితో పూర్తి అయింది.

విద్యార్థులు వ్యవసాయాభివృద్ధి కృషిలో శిక్షణ పొందటానికి కనీసం ఆరు వారాల పాటైనా గ్రామాలలో గడపాలని సూచించారు.

దేశంలో ప్రతి వ్యవసాయ పశు వైద్య కళాశాలకును అభ్యున్నతి కాముడైన వ్యవసాయ దారుల సలహా సంఘం ఒకటి నియమించాలని యీ సెమినార్‌లో తీర్మానించారు.

ఈ చర్యలవల్ల ఉపాధ్యాయులును, విద్యార్థులును తమ అభిప్రాయములను వ్యక్తీకరించటానికి అవకాశం ఏర్పడుతుంది ఇరువురికి సన్నిహిత సంబంధాలు కలుగుతాయి, వ్యవసాయదారులకు వ్యవసాయ కళాశాల విద్యార్థులకు పరస్పరాభిప్రాయ వ్యక్తీకరణవల్ల విశేషమైన ప్రయోజనాలు ఏర్పడుతాయి.

వ్యవసాయ విద్యలో ఫెలోషిప్‌లు, కాలేజీలలో అసిస్టెంటు పదవులు, ఉపాధ్యాయులకు రిసెర్చి ప్రాజెక్టులలో కృషి చేయటానికి అవకాశములు కలిగిస్తున్నవి.

ఉత్తర ప్రదేశ్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో (పంత్‌నగర్) పంటల ఉత్పత్తి ప్రయోగ శిక్షణా తరగతులు ఏర్పరచినారు.పంజాబులోని వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులను గ్రామాలకు పంపటానికి సుసంఘటిత కార్యక్రమాన్ని రూపొందించారు.

దేశంలోని వ్యవసాయ పశు వైద్య శాలల అధికారులు అమెరికా సాంకేతిక ప్రవీణులు, కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ అధికారులు యీ సెమినార్‌లో పాల్గొన్నారు.

లంబాకీస్ పేరిట శాంతి బహుమతి

లండన్, జూన్ 17

ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షవర్గం లంబాకీస్ శాంతి బహుమతిని నెలకొల్పడానికి నిర్ణయించిందని యీ సంఘం అధ్యక్షుడు ఆచార్య జాన్ బెర్నాల్ ఒక ప్రకటన చేశారు.

పోలోనియాలో ఒక శాంతి ప్రదర్శనం జరిపించిన మహా పురుషుడు లంబాకీస్ స్మారకార్థం యీ బహుమతి నెలకొల్పబడింది. ఆయన ఆ ప్రదర్శనానంతరం హత్య చేయబడ్డారు. ఆయన మృతి వీరోచిత గ్రీక్ ప్రజలకు ఒక తీరని నష్టం.

ఈ బహుమతి ఒక రజతఫలకం. దాని మీద ఒక పక్క లాంబాకీస్ చిత్రమూ పేరూ. రెండో ప్రక్క కాపిసో రచించిన పావురం చిత్రమూ, "ప్రపంచ శాంతి సంఘం" అనే అక్షరాలూ వుంటాయి. అది ప్రతి ఏటా మే 27న, లంబాకీస్ వర్ధంతినాడు, నిరాయుధీకరణ కోసమూ శాంతికోసమూ బాగా పాటుబడిన 50 మంది కార్యకర్తలకు బహూకరించబడుతుంది, దానితో పాటు ఒక యోగ్యతా పత్రం కూడా వుంటుంది

కార్మిక-అధ్యాపకులకు శిక్షణ

బొంబాయి, జూన్ 17

భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి కల్పన మంత్రిత్వశాఖకు చెందిన కేంద్ర కార్మిక విద్యా మండలి ఆధ్వర్యం క్రింద బొంబాయిలోని కార్మిక విద్యా కేంద్రం 1963 జూలై 1 వ తేదీ నుంచి కార్మిక అధ్యాపకుల 18 వ శిక్షణ తరగతులను ప్రారంభిస్తుంది

కార్మికులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, కార్మికసంఘాలు మరింత సమర్థంగా పని చేయగలగడానికి వీలుగా వాటిని ఏర్పాటు చేయడం—యీ కార్మిక విద్యా పథకం ఉద్దేశాలు ఈ లక్ష్యంలోనే కార్మిక .. అధ్యాపకులకు కార్మిక సంఘాలు పంచవర్ష ప్రణాళికలు వేతన నిర్ణాయక నిర్ణాంశాలు, ఉత్పత్తి శక్తి పెంపుదల, పారిశ్రామిక సంబంధాలు మొదలైన విషయాలపై శిక్షణ గరపబడుతుంది. శిక్షణ కాలం మూడు నెలలు.

వీరు శిక్షణ పూర్తి చేసుకొన్న అనంతరం తమతమ సంస్థలకు తిరిగి వెళ్ళి, అక్కడి కార్మికులకు యిట్టి శిక్షణ తరగతులనే నిర్వహిస్తారు.

1950లో బొంబాయి కేంద్రంనిప్రారంభించింది. ఈ కేంద్రం బొంబాయిలో 12 శిక్షణ తరగతులనూ, పూనాలో 2 శిక్షణ తరగతులనూ నిర్వహించింది, మొత్తం 350 మంది కార్మిక—అధ్యాపనులకు శిక్షణనిచ్చింది వారు తమ సంస్థలలో దాదాపు 190 శిక్షణ తరగతులకు నిర్వహించి సుమారు 6300 మంది కార్మికులకు శిక్షణ నిచ్చారు

"కార్మిక విద్యా కేంద్రం ప్రాంతీయ డైరెక్టరు 197 టర్నర్ రోడ్. బొంబాయి 50 అనే చిరునామాకు వ్రాసి దరఖాస్తులను తెప్పించుకోవచ్చును.

త్రిపుర కమ్యూనిసు శాసన సభ్యుల విడుదలకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 17 (పి. టి. ఐ)

త్రిపుర కేంద్ర పాలిత ప్రాంతంలో జూలై ఒకటవ తేదీనాడు శాసన సభకు ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా హిమాచల్ ప్రదేశ్‌లోని రాజకీయ నిర్బంధితుల నందరినీ విడుదల చేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త ప్రధాన మంత్రికి, హోమ్ మంత్రికి నేడు విజ్ఞప్తి చేశారు.

(శ్రీ నెహ్రూకు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి వ్రాసిన వేర్వేరు లేఖలలో శ్రీ గుప్త త్రిపుర శాసన సభలోని 30 మంది సభ్యులు పది మంది కమ్యూనిస్టులు ఉన్నారని. ఇప్పుడు వారంతా కూడా నిర్బంధంలో ఉన్నారని వ్రాశారు.

బెంగాల్ అస్సాం, త్రిపురలలో పరామర్శించి తిరిగి వచ్చిన శ్రీ గుప్త అస్సాంలో చాలా మంది నిర్బంధితుల విడుదలకు ఉత్తర్వులు జారీచేసినట్లు ముఖ్య మంత్రి శ్రీ చాలిహా తమకు చెప్పారని అన్నారు అస్సాంలో 60 మంది కమ్యూనిస్టులు నిర్బంధంలో ఉన్నారు.

అవసరమైతే హింసాచర్యలకు సిద్ధమే

నీగ్రో నాయకుడు లూథర్ కింగ్ హెచ్చరిక

మేనకాపార్క్, న్యూయార్క్, జూన్ 17 (రాయిటర్)

నీగ్రోల సైరాజ్యస్థితిని దేశ ప్రజలు గుర్తించక పోతే నీగ్రో ప్రజలు దౌర్జన్య మార్గంలో సమాధానం చెపుతారని నిన్న యిక్కడ జాతివిచక్షణ ప్రతికూలోద్యమ నాయకుడు రెవరెండ్ మార్టిన్ లూథర్ కింగ్ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు.

ప్రెసిడెంట్ కెన్నెడీ సూచించిన పౌర హక్కుల కార్యక్రమాన్ని ఆమోదించక పోతే, దౌర్జన్యము హింసాకాండ తప్పవని ఆయన అన్నారు.

బల్వంత్‌రాయ్ మెహతా ప్రమాణ స్వీకారం

అహమదాబాద్, జూన్ 17.

సెహర్ నియోజకవర్గం నుండి గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికైన శ్రీ బల్వంత్ రాయ్ మెహతా నిన్న సాయంకాలం అసెంబ్లీ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. స్పీకర్ శ్రీ పటేల్ లాల్ ఆయనచేత ప్రమాణ స్వీకారంచేయించారు.

దొంగతనం నేరంపై 6 నెలల కఠిన శిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

దొంగతనం నేరంపై రిసాలాబజ్జల్లా ప్రాంతానికి చెందిన రామచందర్ అనే 25 ఏళ్ళ యువకునికి 4 వ నగర మేజిస్ట్రేట్ శ్రీ డి. వెంకటేశ్వరరావు నేడు ఆరు మాసాల కఠిన శిక్ష విధించారు.

నిందితుడు గత నెల 19 వ తేదీ ఒక ఇంటిలోనుండి సుమారు 500 రూపాయల విలువ చేసే బంగారు గొలుసు, కొన్ని బట్టలు దొంగిలించినట్టు పోలీసుల ఆరోపణ బంగారు గొలుసును అమ్మ చూపుతున్న సమయంలో అతనిని పోలీసులు అరెస్టు చేసారు.

నిందితుడు నేరాన్ని అంగీకరించాడు.

విద్యుచ్ఛక్తి రేట్ల తగ్గింపు అవసరం

జె. వి. నరసింగరావుకు వరంగల్ వాణిజ్య మండలి మెమొరాండం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్, జూన్ 17

విద్యుచ్ఛక్తి రేట్ల పెరుగుదల ఫలితంగా పారిశ్రామిక పేతలు ఆందోళన చెందుతున్నారనీ, వారికి చిక్కులు కలుగుతున్నవనీ. ఈ రేట్లను సవరించవలసినదిగా కోరుతూ వరంగల్ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ యస్. రామనాథం రాష్ట్రవిద్యుచ్ఛక్తిబోర్డు చైర్మన్ శ్రీ జె. వి. నరసింగరావుకు. మెమొరాండం సమర్పించారు.

గత శనివారం నాడు ఇక్కడకు వచ్చిన శ్రీ నరసింగరావు ఎలక్ట్రిక్ స్టేషన్ స్టోర్సుసందర్శించి, తదనంతరం వాణిజ్య మండలి సభ్యుల సమావేశంలో ప్రసంగించారు.

బిల్లుల చెల్లింపు విషయంలో పైకెస్టన్ వినియోగదారులకు ఉన్న సదుపాయాలను ఇతరులకు కూడా వర్తింప చేయాలని మెమొరాండంలో కోరారు.

ఈ విషయాన్ని పరిశీలించగలమని శ్రీ నరసింగరావు తమ సమాధానంలో పేర్కొన్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను తొలగించగలమని కూడా ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తి సరఫరా రద్దీలేని సమయాలలో రాష్ట్రం మొత్తంమీద 13,14 మెగావాట్ల విద్యుచ్ఛక్తి మిగులుగా ఉన్నదని శ్రీ నరసింగరావు మా విలేకరితో అన్నారు.

రామగుండం విద్యుచ్ఛక్తి విస్తరణ పథకం

రామగుండం విద్యుచ్ఛక్తి విస్తరణ పథకంలో ఇప్పుడు చిక్కులు లేవనీ, తొలి కార్యక్రమం ప్రకారం పథకం పూర్తి కాగలదని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు 85.5 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదని అంచనా. ప్రస్తుతం అక్కడ రోజుకు 18 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది.

బీగిల్ "ఎయిర్‌డేల్" విమానం

భారతదేశానికి మొదటిసారి రాక

న్యూఢిల్లీ, జూన్ 17

బీగిల్ "ఎయిర్ డేల్" విమానం జూన్ 1 వ తేదీన పాలం విమానాశ్రయానికి వచ్చినది. ఈ విమానం భారతదేశానికి రావడం ఇదే మొదటిసారి విమానం చిన్నది. నలుగురు కూర్చొనవచ్చు. ఖరీదు వ్యాపారస్తులకు విమాన చోదక శిక్షణ క్లబ్‌లకు సొంతంగా విమానాలు నడుపుకునేవారికి ఉపయోగపడుతుంది బీగిల్—ఆస్టర్ ఎయిర్ క్రాఫ్ట్ లిమిటెడ్ నిర్మించుతున్న చిన్న విమానాలలో ఇదొకటి. పెద్ద మోటారు కారుకు అయ్యేటంత ఖర్చవుతుంది.

చాలా తక్కువదూరం మాత్రమే భూమిమీద పరుగెత్తి ఆకాశంలోకి పోవడం ఈ విమానం సుగుణములలో ఒకటి. నిర్మాణం ప్రారంభమై సంవత్సరమే అయినా 12 దేశాలలో ఇప్పటికే అమ్మకమైనది.

జూన్ 9 న ఈ విమానంలో చీఫ్ గారన్ ప్రభువూ, ఛార్లెస్ మాన్‌ఫీల్డ్ అలహాబాదుకు బయలుదేరి వెళ్ళారు అక్కడినుంచి ఆస్ట్రేలియాకు వెళ్తారు ఇంగ్లండ్ నుంచి సైప్రస్ క్రీటుకు సైప్రస్ లమీదుగాభారతదేశానికివచ్చారు కొనదలచేవారికి ఈ విమానమును చూపించడం వారి పర్యటనా ఉద్దేశము. ఈ విమానానికి ఒకే ఒక ఇంజన్ ఉన్నా ఐరోపాకు వెళ్ళడానికి ఒకే ఒక రోజు పడుతుంది.

దక్షిణాఫ్రికా బహిష్కరణకు రెండు నూతన చట్టములు

ఖార్టూం జూన్ 17 (రాయిటర్)

దక్షిణ ఆఫ్రికా పోర్చుగల్, దేశాలను ఆర్థికంగాను దౌత్య సంబంధ పరంగాను బహిష్కరిస్తూ నేటి దినం రెండు చట్టములు ఆమోదించినట్టు సూడాన్ ప్రభుత్వం ప్రకటించింది.

దక్షిణఆఫ్రికా లేకపోర్చుగల్ దౌకలు విమానములు. సూడాన్ దేశమును తాకకూడదని, యీ దేశం పైన ఎగురకూడదనిని నిషేధఉత్తరువు స్పష్టీకరిస్తూంది.

మంగోలియాతో దౌత్య సంబంధాల స్థాపనకు పాకిస్తాన్ నిర్ణయం

టోక్యో, జూన్ 17 (ఎ,పి,)

రాయబారుల స్థాయిలో దౌత్య సంబంధాల ఏర్పాటుకు మంగోలియా, పాకిస్తాన్ దేశాలు నిశ్చయించాయని నవచైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

Firestone

ఫైర్‌స్టోన్ డిలక్స్ చాంపియన్ టైర్

మరే టైర్‌కంటె ఎక్కువ కాలం మన్నుతుంది, ఎందుకనగా -



భద్రతా ఇంజనీరింగ్ విధానమున, ప్రత్యేకంగా రూపొందించబడిన ట్రెడ్‌యందు వేలకొలదు జారు నిరోధక కోరాములు అమర్చబడినవి. అవి,నడపనారంభించునప్పుడు, నిలుపునప్పుడు, వొంపులు త్రిప్పునప్పుడు, సహజంగా జారకుండా కాపాడును. జారకుండా వుంటే చాలా కాలం మన్నుతుంది.

దని నిర్మాణంలో ఉపయోగించబడినఅరుగుదల—నిరోధక బ్రెడ్ రబ్బర్ కూడిక భారత దేశమందలి రోడ్లు, తోడ్పడ్డస్థితుల కనుకూలించునట్లు ప్రత్యేక సూత్రాను సారం కూర్చబడినది మరియు భద్రతతో బలపరచబడిన, జిగురులో ముంచబడిన దారపువట్టా దేనినైనా డీ కొనుటవల్ల కలిగే చెరుపు, రోడ్డు ఆపదల బారి నుంచి యీకురూపియైన సంపూర్ణ రక్షణ నొసంగును.

ఫైర్‌స్టోన్—శ్రేష్టతకు, సేవకు గుర్తు

జాగ్రత్త వహిస్తే ప్రమాదాల నివారణ సులభ సాధ్యం

రైల్వే భద్రతా రక్షణశిబిరంలో శ్రీ మాథెన్ ప్రసంగం

హైదరాబాద్, జూన్ 17 (పి. టి. ఐ)

స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లు గార్డులు, డ్రైవర్లు, పైర్ మన్లు, షంటర్లు మొదలైన రైల్వేల నిర్వాహక సిబ్బందికిచెందినవారు తగుజాగ్రతలు తీసుకొన్నట్లయితే చిన్నచిన్న రైలుప్రమాదాలను నివారించ వచ్చునని సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ జెమాథెన్ నేడిక్కడ అన్నారు

రైల్వే సిబ్బందిలో రక్షణ దృక్పథాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఇక్కడ ఏర్పాటు చేసిన రక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఈ రక్షణ శిబిరాన్ని సెంట్రల్ రైల్వే మొట్టమొదటి సారిగా ఇక్కడ ఏర్పాటు చేసింది. సికిందరాబాద్ డివిజన్‌లోని మొత్తం 1500మంది నిర్వాహక సిబ్బంది సభ్యులకు ఈ శిబిరంలో శిక్షణనిస్తారు.

సెంట్రల్ రైల్వేకి చెందిన మరి మూడు కేంద్రాలలో మొత్తం ఏడు డివిజన్ల సిబ్బంది ఉపయోగార్థం ఇలాంటి శిక్షణశిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.

ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకొనవలసిన రక్షణ చర్యలను, కచ్చితంగా పాటించవలసిన నిబంధనలను గురించి ఈ శిబిరంలో బోధిస్తారు.

ఎస్పరాంటో ప్రపంచ మహాసభ

వచ్చే ఆగస్టులో నాటర్ డామ్‌లో ఏర్పాటు

సోఫియా, జూన్ 17

ప్రపంచ ఎస్పరాంటో సంఘపు 48వ మహాసభ, సోఫియాకు చెందిన రాటర్ డామ్‌లో 1963 ఆగస్టు 8వ తేదీనుండి 10వ తేదీవరకూ జరుగుతుంది. 38 దేశాలకు చెందిన 2900 ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారు. జూన్ 30 అంతానికి మహాసభలో పాల్గొననున్న ప్రతినిధుల సంఖ్య 3,000 మించగలదని భావించబడుతున్నది. పోలెండు ప్రతినిధులు 293 మంది, ఫ్రాన్స్ ప్రతినిధులు 278 మంది, ఇటలీ ప్రతినిధులు 156, స్వీడన్ ప్రతినిధులు 159 మంది హాలెండ్ ప్రతినిధులు 121 మంది, జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ప్రతినిధి 112మంది, హంగేరీ ప్రతినిధులు 97 మంది, బ్రిటన్ ప్రతినిధులు 94, డెన్మార్క్ ప్రతినిధులు 56 మంది, జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్ ప్రతినిధులు 55 మంది, సోవియట్ దేశ ప్రతినిధులు 47 మంది మహాసభలో పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యవర్గ సమావేశం

గుంటూరు, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యవర్గ సభ్యులు, జిల్లా మండలుల అధ్యక్ష కార్యదర్శుల సంయుక్త సమావేశము ఈ నెల 7వ తేదీన దక్షిణ భారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర) విజయవాడ శాఖాకార్యాలయములో శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా అంగీకరించ బడినవి.

1. కేంద్ర ప్రభుత్వ హోమ్ శాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దక్షిణ భారత హిందీ ప్రచారసభ-మద్రాసు,కు అధ్యక్షులుగా ఉండటానికి దయతో అంగీకరించి నందులకు యీ మండలి తన హృదయపూర్వకమైన ఆనందమును వెల్లడించు చున్నది.

2. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దక్షిణ భారత హిందీ ప్రచారసభ, (ఆంధ్ర) రజతోత్సవ మహాసభను ప్రారంభించుటకు హైదరాబాదు వచ్చిన సందర్భమున శ్రీ వారికి ఆంధ్రప్రదేశ్‌లో హిందీ ప్రచారము, హిందీ టీచర్ల సమస్యలను గురించి వినతిపత్రము సమర్పించుటకు తీర్మానించడమైనది.

3. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా, ఆర్థిక మంత్రులకు సెకండరీ, హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో పనిచేయు హిందీ టీచర్ల స్కేర్లు, అలవెన్సులను గురించి మెమోరాండం సమర్పించుటకున్నూ, దాని ప్రతులను యితర మంత్రులకు పంపుటకున్నూ తీర్మానించడమైనది.

4. జూలై 21, 22వ తేదీలలో జరుగనున్న దక్షిణభారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) రజతోత్సవ మహాసభలను ఆ సందర్భమున జరుగు హిందీ ప్రచారక సమ్మేళనమును జయప్రద మొనరించుటకు తమ సంపూర్ణ సహకారమును అందజేయవలెనని యీ మండలి ఆంధ్రప్రదేశ్‌లోని హిందీ ప్రచారకుల నందరిని కోరుచున్నది.

బల్గేరియా వ్యవసాయ కృషిలో విమానాల తోడ్పాటు

సోఫియా, జూన్ 17

వ్యవసాయ యాంత్రీకరణంలో బల్గేరియా విమానాలు ప్రముఖపాత్రను నిర్వహిస్తున్నాయి. గడచిన సంవత్సరం విమానాలు ఎరువులు వెయ్యటానికి; చీడ, పురుగు పట్టటం, తెవుళ్ళ నివారణకు మందులు చల్లుటలో ఎక్కువగా వినియోగితమైనాయి రమారమి 155,000 హెక్టార్లమేరన మందులు చల్లటానికి విమానాలు సహాయపడ్డాయి వ్యవసాయ రంగంలో విమానాల వినియోగానికి అనువుగా అనేక సహకార వ్యవసాయ క్షేత్రాలలో ప్రత్యేక విమానాశ్రయాలు నిర్మాణమైనాయి. కాంక్రీటు, యాస్ఫాల్టులతో ఈ విమానాలకు ప్రత్యేకంగా రన్వేస్ వేశారు. సహకార వ్యవసాయ క్షేత్ర కార్యాలయ భవనాలలో విమానచోదకులు, వైమానిక సిబ్బంది ఉండటానికి వసతి సౌకర్యాలుకూడా కల్పించబడ్డాయి. సహకార క్షేత్రాల విమాన పరిశీలక గోపురాలు, రిపెయిర్ షాపు, రేడియో సమాచార ప్రసార పాధనాలు నిర్మాణ మవుతున్నాయి ఈ సంవత్సరం పదహారు సహకార క్షేత్రాలు వ్యవసాయంలో విమాన వినియోగానికి అనువుగా విమానాశ్రయాలను నిర్మాణం చేస్తున్నాయి వ్యవసాయ ప్రయోజనాల ఉద్దేశ్యమైన విమానాల సంఖ్య కూడా పెరుగుతున్నది.

రక్షణ కృషిలో శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలి తోడ్పాటు

శ్రీ కబీర్ వివరణ

సిమ్లా జూన్ 16 పి.టి.ఐ

దేశంలోని ఇతర శాస్త్రజ్ఞ సేత్తల సంస్థల సహకారంతో శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా మండలి ఇంతవరకు 190 రక్షణ ప్రాజెక్టుల చేబట్టినట్టు శాస్త్ర పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల కేంద్రమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడిక్కడ తెలియజేశారు శ్రీ కబీర్, ఒక పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ ప్రాజెక్టులు, అత్యవసర పరిస్థితికి అవసరమైన వివిధ వసరాలకు సంబంధించినవని చెప్పారు.

ఈనూట తొంబై ప్రాజెక్టులలో 21 పూర్తయినాయి. వాటిని రక్షణ మంత్రిత్వశాఖకు అప్పగించటం జరిగింది. మిగిలినవి అభివృద్ధి చెందటానికి వివిధ దశలలో ఉన్నాయి.

దేశంలో ఇంతవరకు జరిగినశాస్త్రీయ కృషి ఫలితంగా కోట్లకొలది రూపాయల విలువగల విదేశమారకం పొదువయిందని శ్రీ కబీర్ తెలియజేశారు.

ఇంతవరకు పొదుపైన విదేశ మారకం శాలూకు సరియైన సమాచారం పట్టికను సిద్ధం చేయవలసిందిగా శాస్త్ర పారిశ్రామిక పరిశోధనా మండలిని శ్రీ కబీర్ అడిగారు.

భారత విమానం చైనా,టిబెట్ గగనసీమను అతిక్రమించినదట

చైనా ఆరోపణ

టోకియో, జూన్ 17 (ఏ. పి)

భారత సైనిక విమాన మొకటిచైనా టిబెట్ ప్రాంతంలోని యాటుంగ్ ప్రదేశం లోకి ప్రవేశించి గగనసీమ నతిక్రమించిందని కమ్యూనిస్టు చైనా నేడు ఆరోపించింది.

భారత విమానం అసాంగ్ నియా సీమా పై విహరించి గూఢచారి చర్యలు జరిపి దక్షిణాభిముఖంగా వెళ్ళిపోయినట్టు నవచైనా వార్తా సంస్థ ఆరోపించింది.

ప్రధాని జగన్ భార్యకు హోం మంత్రి పదవి

జార్జి టౌన్, జూన్ 17 (పి టి ఐ)

బ్రిటిష్ గయనా ప్రధాని డాక్టర్ చెడ్డీజగన్ భార్య. అధికార పక్షమైన పీపుల్స్ ప్రొగ్రెసివ్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జీనెట్ జగన్ బ్రిటిష్ గయానా హోంమంత్రిగా నిన్న నియమితులైనారు.

గతరాత్రి నగరంలో సంభవించిన రెండు సంఘటనలలో చేతి బాంబులను ప్రయోగించడం జరిగింది.

బ్రిటిష్ వసా ప్రాంతమైన బ్రిటిష్ గయనాలో రెండు వేలలుగా సాగుతున్న సాధారణ సమ్మె సందర్భంలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకులు ఇటీవలి వారాలలో అనేకమంది భారతీయులపై దౌర్జన్యకాండ సాగించారు.

టెంపరింగ్ యంత్రం

సోఫియా, జూన్ 17

గ్రబ్రోవో పట్టణంలోని పరిశ్రమలకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలను పరికరాలను ఉత్పత్తిచేసే సంస్థ, మొట్టమొదటి బల్గేరియన్ టెంపరింగ్ యంత్రాన్ని తయారుచేసింది. దీనిని సర్వార్థ సాధకమైన యంత్ర మనవచ్చు. భారీ ఎత్తున నిర్మాణమయ్యే వివిధ యంత్రాల విభాగాలనూ ఈ యంత్ర సాధనతో టెంపర్ చెయ్య వీలున్నది. స్వయం చాలకంగా పనిచేసే ఈయంత్రం పదిహేను విధాలయిన పనులను నెరవేర్చ గలుగుతున్నది. ఫోర్జు ప్రెస్, హాటింగులకు చివరి వన్నెలు దిద్ద వలసివున్న సిద్ధ వస్తు సామగ్రికి వాట్యాన్ హీటింగ్ ప్రక్రియను జరిపే మరొక స్వయంచాలక యంత్ర నిర్మాణంకూడా పూర్తి అయింది. ఈయంత్రాలు రెండూ త్వరలో మాస్కో ప్రదర్శనలో ప్రదర్శితం కాబోతున్నాయి.

అమెరికాలో జాతి విచక్షణ

ఆఫ్రో ఆసియన్ సంఘం ఖండన

కెయిరో, జూన్ 17

ఆఫ్రో ఆసియన్ ఐక్యతా సంఘ కార్యవర్గం అమెరికాలోని జాతి విచక్షణను తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన చేసింది.

అలబామాలో జరిగిన సిగ్గుమాలిన ఘటనలు ప్రపంచ ప్రజా హృదయాలను కలవరపెట్టేయి. అమెరికాలో జాతి విచక్షణ "యాంకీ నాగరికత"కు సుస్పష్ట దృష్టాంతం, అని ప్రకటనలో వుంది.

అమెరికన్ జాతి వివక్షపరులు చర్యలను గౌరవించాలంటూ అమెరికన్ ప్రభుత్వాన్ని కోరాలని సంఘం ఆసియా ఆఫ్రికా ప్రజలందరికీ విజ్ఞప్తి చేసింది.

అరబ్ సమాఖ్యలో యెమన్‌కు సభ్యత్వం

ఇరాక్ సమర్థించనున్నట్టు ప్రకటన

డెమాస్కస్ (సిరియా) జూన్ 17 (ఏ.పి.)

అరబ్ సమాఖ్యలో, యెమన్ సభ్యత్వాన్ని ఇరాక్ తాను సమర్థించనున్నట్టు ప్రకటించింది.

యెమన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్లా సలాల్, ఇరాక్ ప్రభుత్వనాయకులతో సమాలోచనలు జరిపిన అనంతరం జారీ చేసిన సంయుక్త ప్రకటన పైవిధంగా పేర్కొన్నది.

ప్రెసిడెంట్ సలాల్ కైరోకు బయల్దేరిన వెంటనే బాగ్దాద్ రేడియో పైప్రకటనను ప్రసారం చేసింది.

అరబ్ సమాఖ్యలో యెమన్ ప్రవేశాన్ని ఆమోదించడానికి ఈ జిప్టు సిరియాలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఇరాక్ సూచించింది.

ప్రెసిడెంట్ నాసర్ యెమన్ సభ్యత్వానికి చాలా కాలం నుండి సుముఖంగా ఉన్నారు.

వాషింగ్‌టన్‌లో ఆఫ్రికన్ దౌత్యఉద్యోగులఇక్కట్లు

మాస్కో, జూన్ 17

వాషింగ్‌టన్‌లో తాము జాతి విద్వేషానికి గురిఅవుతున్నామని ముగ్గురు నలుగురు రాయబారులతో సహా కనీసం 20 మంది ఆఫ్రికన్ దౌత్య ఉద్యోగుల నుండి ఇటీవల ఫిర్యాదులు వచ్చాయని అమెరికన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒప్పుకున్నాడు. జాతి విచక్షణ ఆటంకాలను తొలగించడానికి ప్రత్యేకంగా విదేశాంగ శాఖచే నియమించబడిన అధికారి పెడ్రో సనుయాన్ వాషింగ్‌టన్‌లో పరిస్థితి "క్షమాపణాలతో సరిపుచ్చడానికి వీలులేకుండా తయారయిందని" పత్రికా విలేకరులతో అన్నారు. తన నగర జనాభాలో 54.6 శాతంవరకూ వున్న నీగ్రోలు జాతి విద్వేషానికి గురిఅయినందుకు ఆఫ్రికన్ దౌత్య ఉద్యోగులు ఆక్షేపిస్తున్నారు.

ఆఫ్రికన్ దౌత్య ఉద్యోగుల పట్ల జాతి విచక్షణను గురించి వ్రాస్తూ "న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రిక వ్యాఖ్యాత రాజధానిలో యీ దౌత్య ఉద్యోగుల జీవితం ఒక పీడకల అయిందని వ్రాశాడు. వాళ్ళకి వసతి దొరకదు; హోటళ్లు వాళ్ళ కార్లకు పైర్లకు కన్నాలు పెట్టేస్తూ వుంటారు; టాక్సీ వాళ్లు బాడుగకురారు. కొన్ని నెలల తరువాత వారికి, విదేశాంగ శాఖ సహాయంతో ఇళ్లు అద్దెకు దొరకుతాయి అని వ్రాశాడీ వ్యాఖ్యాత.

అడుగడుగునా ఆఫ్రికన్లకు అవమానమే ఎదురవుతూందని యీ వ్యాఖ్యాత వ్రాశాడు. తమ్ల వారికళ్ళకు ఆఫ్రికన్ దౌత్య ఉద్యోగుల అవ్యాసంపై వెళ్ళినప్పుడుకూడా వారిని కావలాదారులు లోనికి వెళ్ళనివ్వరు. గత ఏప్రిల్ నుండి ఆఫ్రికన్ దేశాలనుండి వాషింగ్‌టన్‌కు వచ్చిన 55 కుటుంబాలూ ఏదోవింధగా జాతివిద్వేషానికి గురిఅయినవేనని ఆయన వ్రాశాడు.

ఇథోపియా తిరుగుబాటు దార్లచే 24 మంది సాంబురూల హత్య

నైరోబి, జూన్ 17 (ఎ.పి.పి.)

ఇథోపియా తిరుగుబాటుదార్లు 24 కెన్యాసాంబురూ జాతివ్రజలను హత్య చేసినట్టు యిక్కడ నిన్నటి దినం పోలీసు వర్గాలవారు తెలిపారు.

ముప్పైనుంది బోరాన్ ఇథోపియన్‌లు సాంబురు క్యాంప్ మీద దాడిచేశారు.

ఇంతవరకు ముగ్గురు బోరాన్‌లు హత్యచేయబడ్డారని పోలీసు వర్గాలవారు అంటున్నారు.

చైనా మినహా ఆసియా దేశాలకు బైకోవ్స్కీ శుభాకాంక్షలు

మాస్కో, జూన్ 17 (ఎ. పి)

సోవియెట్ రోదసీయాత్రికుడు లెఫ్టినెంట్ కర్నల్ వెలెరీ బైకోవ్స్కీ ఆసియా ఖండంపై పయనిస్తూ ఆసియా దేశాల ప్రజలకు నిన్న శుభాకాంక్షల సందేశాలు పంపిన సందర్భంలో కమ్యూనిస్టు చైనాను పూర్తిగా విస్మరించినట్టు తెలుస్తున్నది.

"కష్టించి కృషిచేసే మంగోలియా, వియత్నాం కొరియా ప్రజలకు నా శుభాకాంక్షలు" అని కర్నల్ బైకోవ్స్కీ రేడియో సందేశం పంపారని టాస్ పేర్కొనింది.

"ఇండియా, ఇండోనీషియా, లావోస్, బర్మా, సిలోన్, కంబోడియా ప్రజలకు సోవియట్ రోదసి నౌక వోస్తాక్ -5 నుండి హృదయపూర్వక శుభాకాంక్షలు" అని కర్నల్ బైకోవ్స్కీ అభినందనలు తెలియచేశారు

రోదసీయాత్రికుని సందేశంలో కమ్యూనిస్టు చైనా ప్రస్తావన లేదు.

లండన్ బరోలో భారతీయ మహిళకు గౌరవ పదవి

లండన్, జూన్ 17

విట్‌నస్ సెలవులలో జరిగిన అందం పోటీలలో, పౌర సభల్లో కార్నివాల్ క్వీన్ వెంట ఉండే ఇద్దరు చెలికత్తెలలో ఒకరుగా లండన్ బరోలో శ్రీమతి అజిత్ హెచ్, సింగ్ ఎన్నికైనారు.

ఆమె భర్త లండన్‌లోని భారత హైకమిషనర్ కార్యాలయంలో ఉద్యోగి. బరో సాంఘిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూంటారు ఆమె. ధర్మ కార్యాలకోసం నాట్య ప్రదర్శనలు ఇస్తూంటారు. బ్రిటిష్ ఫిల్మ్‌లలోనూ, టెలివిజన్ ప్రదర్శనలలోనూ నటించినారు.

ఆఫ్రికా వ్యవహారాలలో జోక్యానికి పశ్చిమ జర్మనీ యత్నాలు

మాస్కో, జూన్ 17

ఈ ఏడాదిమధ్య, ప్రాచ్య ఆఫ్రికా దేశాలలో జర్మన్ ప్రదర్శనమొకటి జరగనున్నది, ఆఫ్రికాలో పశ్చిమజర్మనీ స్థానాలను పటుతరం చేసుకోవడానికే యిది ఉద్దేశించబడింది.

ఈ ప్రదర్శనంలో పశ్చిమ జర్మనీ ఎగుమతి చేసే వస్తువులే కాకుండా సామ్యవాద దేశాల దేశాలకు వ్యతిరేకంగా వుద్దేశించబడిన ప్రచార్ సామగ్రికూడా వుంది. అందులో పాశ్చాత్యజీవిత విధానాన్ని చూపే సంచార సినీమాకూడా ఒకటి 1987నాటి సరిహద్దులతో జర్మనీ న్యూయులతో కూడిన పుస్తకాలు కూడా యీ ప్రదర్శనలలోపంచి పెడతారు. ఆఫ్రికా దేశాలకు సహాయమిస్తున్నామని బాన్ పాలకవర్గాలుప్రచారంచేస్తున్నాయి అయితే "బడుగు దేశాలకు సహాయం పశ్చిమజర్మనీకి యుద్ధ వ్యూహంద్వారా అతిముఖ్యం" అని ఒక బాటో అధికారి మాజీ నాజీ జనరల్ హ్యూసింగర్ వెల్లడించిన సంగతి ఎవరికీ తెలియదు గనుక ఈ ఉద్దేశంతోనే పశ్చిమ జర్మనీ ఆఫ్రికన్ దేశాలకు "సహాయం" చేస్తామని వాగ్దానం చేస్తూంది.

కొన్ని ఆఫ్రికన్ దేశాలు పశ్చిమ జర్మనీతో ఒప్పందాలు చేసుకున్నాయి. కాని పశ్చిమ జర్మన్ ప్రభుత్వం యింత వరకూ సిలహాదారులను పంపడం తప్ప మరేమీ చెయ్యలేదు. పశ్చిమ జర్మన్ గుప్త వ్యాపార సంస్థలు ఆఫ్రికాలో ముడి పదార్థాలకోసం అన్వేషిస్తున్నాయి రాజకీయ ఆర్థిక సమాచారం సేకరిస్తున్నాయి.

బాన్ వాగ్దానం చేసిన డబ్బుతో రోడ్లు నిర్మిస్తారట. ఆ రోడ్ల మీద పశ్చిమ జర్మన్ గుప్త వ్యాపారులుముడి పదార్థాల అన్వేషణకై ప్రయాణాలు సాగిస్తారు.

రాష్ట్ర గవర్నర్ ఘనీ బొగ్గుగనుల సందర్శన

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం జూన్ 17

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ క్రిందటివారంరామగుండంవద్ద బొగ్గు గనులను దర్శించారు. శ్రీ అన్వారి, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు రాష్ట్ర గవర్నర్ వెంట రామగుండం గనులవద్దకు వెళ్ళారు.

సింగరేణి కాలరీల డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వి.ఎల్. కార్వాండి, రాష్ట్ర గవర్నర్‌కు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కార్మికుల నివాస గృహాలు, గనుల అభివృద్ధి కృషి చూపించారు.

రామగుండం బొగ్గుగనులు అయిదు సంవత్సరాల కాలంలో సాధించిన అభివృద్ధికి గవర్నర్ శ్రీ నగేశ్ ఆశ్చర్యం వెలిబుచ్చారు.

గవర్నర్ శ్రీ నగేశ్ సహచరులతో కలిసి కరీంనగర్ జిల్లాలోని పోచంపాడు ప్రాజెక్టును దర్శించటానికి వెళ్ళారు.

"కొనుగోలుదారులు ప్రతిఘటనతత్వాన్ని అలవరచుకోవాలి"

ధరల అదుపుదలకు అదే మార్గమని శ్రీ ఎస్.ఆర్ వాసవదా ఉద్బోధ

గోండాల్ (రాజకోటజిల్లా) జూన్ 17 పి.టి.ఐ

ధరల పెరుగుదలను అరికట్టడానికి "ప్రతిఘటన మనస్తత్వాన్ని" అలవరచుకోవాలని రైల్వే పనివారల జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్, వాసవదా వేదు కార్మికులను ఉద్బోధించారు.

ప్రభుత్వం కంట్రోళ్లు విధించడం, చౌక ధరల దుకాణాలు తెరువడం మొదలైన చర్యలు గైకొన్నప్పటికీ వస్తువులు కొనేటప్పుడే కొనుగోలుదారులు ఈ ప్రతిఘటన మనస్తత్వం కలిగి ఉండడం మంచిదని ఆయన సూచించారు.

చైనీస్ ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి కార్మికులు కూడా తమవంతు త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.

'ప్రొఫ్యూమో ఉదంతంలో ఇవనోవ్‌కు ఎటి సంబంధం లేదు'

మాస్కో, జూన్ 17 (ఎ. పి)

ప్రొఫ్యూమో స్కాండల్ ప్రధాన ఉదంతంతో లండన్‌లో తమ దౌత్యకార్యాలయ మాజీ ప్రెస్ కౌన్సిలర్ ఇయుజనీ ఇవనోవ్‌కు ఎట్టి సంబంధం లేదనిరష్యా నిన్న అధికారికంగా ప్రకటించింది.

ఆయనపై ప్రచారమౌతున్న అపవాదులన్నీ "దురుద్దేశంతో కల్పించిన కథలే"నని మాస్కో అధికార పత్రికల ప్రకటన వివరిస్తున్నది.

కెప్టెన్ ఇవానోవ్‌ను కొంతకాలంక్రితమే స్వదేశానికి రప్పించారు కాని ఆయనను ఆయనను చూచినవారెవరూ లేరు.

ప్రొఫ్యూమో వ్యవహారంపై చెలరేగినవదంతులనుమరియు చర్చలు జరిపేనిమిత్తం లండన్‌లోని బ్రిటిష్ రాయబారి గత శుక్రవారంనాడు మాస్కోకు వచ్చారు.

అణ్వస్త్ర రహిత మండలంగా మెడిటరేనియన్

సోవియట్ ప్రతిపాదనపట్ల ఇటలీ పత్రికల హర్షం

మాస్కో, జూన్ 17

"పీసిసెరా" "లటరా" అనే ఇటాలియన్ పత్రికా విలేఖరి వేసిన ప్రశ్నలకు నికితా క్రుశ్చేవ్ యిచ్చిన జవాబులు ప్రపంచ ప్రజలలో గొప్ప ఆసక్తిని జనింపజేశాయని పత్రికా వ్యాఖ్యలను బట్టి తెలుస్తూంది.

క్రుశ్చేవ్ ప్రతిపాదనను ఆమోదించి, మెడిటరేనియన్ ప్రాంతాన్ని అణ్వస్త్ర రహిత మండలంగా చేసినట్లయితే అది అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించి శాంతి పటిష్ఠం కావడానికి దారి తీస్తుందని "పీసిసెరా" పత్రిక వ్రాసింది.

సోవియట్ ప్రతిపాదన అమలు జరిగినట్లయితే మెడిటరేనియన్ ప్రజలకు చాల మేలు కలుగుతుందని గ్రీక్ వారపత్రిక "అవ్ జీ" వ్రాసింది. మెడిటరేనియన్‌ను అణ్వస్త్ర రహిత మండలంగా చేయడానికి సోవియట్ దేశం పాటుపడుతున్నదని మరొక గ్రీక్ పత్రిక "ఎథిస్ట్రీయా" వ్రాసింది.

అమెరికన్ పోలారిస్ జలాంతర్గాముల వల్ల మెడిటరేనియన్ దేశాల భద్రతకు ప్రమాదం వున్నదని కర్నేవ్ సొక్కిచెప్పేరు. అని వియన్నా పత్రిక "ఓస్ట్రీ స్టిమ్మ్" వ్రాసింది.

పారిస్, బెల్గ్రేడ్ బెల్‌గ్రేడ్ సోఫియా ప్రాగ్ బుడాపెస్ట్ తదితర నగరాలలోని పత్రికలు కూడా యీ ప్రతిపాదనను బలపరుస్తూ వ్యాఖ్యానించాయి.

భావి యూరప్ స్వరూపం

ఫ్రాన్స్ ప్రెసిడెంట్ డిగాల్ వివరణ

పారిస్, జూన్ 17

అట్లాంటిక్ సముద్రమునుండియూరల్ పర్వతముల వరకుగల యూరప్ దేశముల భావి శాంతి స్వరూపాన్ని గురించి ఫ్రెంచి ప్రెసిడెంట్ ఛార్లెస్-డి-గాల్ నేటిదినం వర్ణించారు.

నైరుతిదిశలోని ఫ్రెంచి కాస్ట్రాల పర్యటనా నంతరం శ్రీ డి-గాల్ యిలా అన్నారు.

ప్రపంచంలో నూతన శక్తి వరవతి పొందిన ఫ్రాంసు శాంతినే ప్రధానంగా లక్షిస్తూంది. శాంతిని అనునయం వల్ల గాక శక్తివల్ల రూపొందించాలని ఫ్రాంసు అభిలషిస్తూంది,

అందువల్లనే ఫ్రాంసు అత్యంత ఆధునిక అస్త్రములలో ప్రతిష్టతను చేకూర్చుకొంటూంది. ఫ్రాంసు అణ్వస్త్రదళమును కూడా నిర్మించు కొంటూంది.

ఫ్రాంసు అట్లాంటిక్ ఒప్పందానికి కట్టుబడివుంది; ఫ్రాంసు ప్రేర్చా ప్రవంతానికి. ఎట్టి పరతులు కోరకుండా. భద్రతను హామీ యిస్తూంది. వర్తమాన పరిస్థితులలో, శాంతి రక్షణకు ఒక శాంతి విముఖ శక్తి ప్రభావం నుండి కాపాడుకోవాలి.

అట్లాంటిక్ సముద్రము నుండి యూరల్ పర్వతముల వరకునువ్యాపించిన ఉద్రిక్తత ఒకనాడు సడలిపోగలదు. ఎందువల్లనంటే ఎన్ని విభిన్న భావసిద్ధాంతములు.హింసా మార్గములు వుండినప్పటికి మానవులు అన్నిచోట్లా ఒకే మోస్తరుగావుంటారు అని జనరల్ డి. గాల్ అన్నారు.

తులోపల ప్రయోజ నాత్మకమైన, వాస్తవిక విషయాలలో విజయాన్ని గ్రహించాలి. ఇదే, యూరల్ సమైక్యత సాధనలో ఫ్రాంసుకృషి.

ఈకృషి నిర్వహణలో ఫ్రాంసు విశేషవంతమైన మార్గం అనుసరిస్తూంది. కేవలం భ్రాంతియుతప్రేరణతో ఫ్రాంసు పెడ మార్గంపట్టదు.

సాయంత్రపు ఆయుర్వేద కళాశాల

జూలై 1వ తేదీ ప్రారంభం

హైదరాబాద్ జూన్ 17 (ఎ.ఎస్.ఎస్)

సాయంత్రపు ఆయుర్వేద కళాశాల జూలై 1వ తేదీనాడు తెరుస్తారు.

దరఖాస్తులు పంపటానికి ఆఖరుతేదీ జూన్ 25.

మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులైన సంస్కృత హిందీ భాషలలో ప్రవేశం గలవారికి ప్రాధాన్యత యివ్వబడుతుంది

ఆయుర్వేద విషక్, విశారద్, ఆచార్య పట్టములకు యీ కాలేజీలో శిక్షణ యిస్తారు.

సోవియట్-భారత వాణిజ్య సమీక్ష

పరస్పర ప్రయోజనాత్మకత, సమతాప్రాతిపదికలపై కొనసాగుతున్న ఈ వ్యాపార సంబంధాల పెంపుకు దోహదకారి అవుతున్నది. సోవియట్ సరఫరాలకు చెల్లించవలసిన మొత్తాలు రూపాయిలలో భారతదేశం చెల్లించ వీలుండటం. భారతదేశం సోవియట్ వస్తు సామగ్రిని యంత్ర సామగ్రిని ఎంత ఎక్కువగా ఖరీదు చేస్తున్నదో, ఆ మేరకు తన వస్తు సామగ్రిని సోవియట్ దేశానికి విక్రయించటం జరుగుతున్నది.

దీని అర్థం ఏమిటి? భారతదేశపు విదేశ ద్రవ్యమారకం పొదువవుతుండడమే గాకుండా ఎగుమతుల పరిమితి పెరుగుతున్నదని. భారతదేశ విదేశ వ్యాపారం పెరుగుతూ, విస్తృతమవుతున్నది

భారత దేశపు విద్యుత్ నూనె పరిశ్రమ రంగాలకు కావలసిన యంత్రాలను రోడ్డు నిర్మాణ యంత్రాలు యంత్ర పరికరాలు వ్యవసాయ యంత్రాలు ఫెర్రస్ నాన్ ఫెర్రస్ లోహాలు, రసాయనికాలు, ఎరువులు, మొదలైన వస్తు సామగ్రిని సోవియట్ దేశం సరఫరా చేస్తున్నది. వార్తా పత్రికలకు కావలసిన కాయితం,ఆర్థికాభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు ఉపయుక్తమయ్యే ఉపకరణములను సోవియట్ దేశం భారత దేశానికి సమకూర్చి పెడుతున్నది. దీనికి అవసరమైన ఋణసహకారాన్ని కూడా యిస్తున్నది.

విశ్వసనీయమైన మైత్రి వ్యాపార సన్సంబంధాలు

భారత దేశానికి అవశ్యకమైన వస్తు సామగ్రిని సమకూర్చి పెట్టడం, ముఖ్యంగా అదనులో అవి అందేటట్టు చూడటం సోవియట్ సంస్థలు ప్రధానంగా పట్టుకున్నాయి. ఈ సోవియట్ సంస్థలు కార్యాచరణలో విశ్వసనీయంగా వ్యవహరిస్తుండటంలో ఉభయ దేశాల మైత్రికూడా సుపటిష్ఠిత మవుతున్నది.

భారతదేశం సోవియట్ దేశానికి తేయాకు, తోళ్ళు, పొగాకు, ఉన్ని, సుగంధ ద్రవ్యాలతో పాటు సిద్ధవస్తు సామగ్రిని కూడా అత్యధికంగా సమకి చేస్తున్నది. వీటిలో పాదరక్షలు మొదలైనవి ప్రముఖ స్థానాన్ని పొందుతున్నాయి. దీనివల్ల అగ్రో జోళ్ళ పరిశ్రమ ఎంతగానో విస్తృతమైంది.

సోవియట్ ఆర్థిక వ్యవస్థ బలపడే కొద్దీ, భారతదేశంలో అధికధరుచేసే వస్తువుల పరిమితి కూడా అధికతర మవుతున్నది ఈ వాణిజ్యాభివృద్ధిలో దీర్ఘకాల ఒప్పందాలు కొత్త పుటలను తిప్పుతున్నాయి.

విస్తరణ పథకాలు

ఈ ఉభయ దేశాల వ్యాపార సంబంధాల విస్తృతీకరణకు అనేకమైన అవకాశాలు ఉన్నాయి. 1963 వాణిజ్య ఒప్పందంతో ఈ వ్యాపారపరిమితి 1,000 మిలియన్ల రూపాయల మేరదాటి ఇంకా ఎక్కువ కాగలదని ఉభయ దేశాలు ఆశిస్తున్నాయి. సోవియట్ భారత వస్తు సామగ్రి ఉభయ ప్రజల అదరణను, అభిమానాన్ని చూరగొంటుండటమే ఈ వ్యాపార విస్తరణకు దృఢాలంబనం.

అమెరికాలోపౌరసత్వాల బిల్లుకు సెనేటుఆమోదం లభించే సూచన

వాషింగ్టన్, జూన్ 17 [ఏ.పి.]

అమెరికా అంతటా జాతి విచక్షణ అల్లర్లు మితిమీరిపోవడంపట్ల సెనేటు ఈ సంవత్సరం పౌరసత్వాల బిల్లును ఆమోదించే సూచనలు అధికంగా కానవస్తున్నాయి.

గత సంవత్సరం మే నెలనాడు ఈ సమస్యపై వోటు జరిగినప్పటినుండి నేట

రాష్ట్రపతి జోడ్రెల్ బ్యాంక్ పరిశోధనా కేంద్రం సందర్శన

మాంచెస్టర్, జూన్ 17 పి.టి.ఐ.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ బ్రిటన్‌లో పర్యటన సాగిస్తూ నేడు ప్రపంచంలోకెల్లా పెద్దదైన రేడియో టెలిస్కోప్ గల జోడ్రెల్ బ్యాంక్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. ఈ టెలిస్కోప్‌ను ఏ దిశకు కావాలిస్తే ఆ దిశకు మరల్చవచ్చు.

ఈ పరిశోధనా కేంద్రంలో రాష్ట్రపతి సుమారు 90 నిముషాలు గడిపారు.

మాంచెస్టర్ యూనివర్సిటీలో ఒక భాగంగా ఉన్న ఈ పరిశోధనా కేంద్రానికి డాక్టర్ రాధాకృష్ణన్ చేరుకోవడంతో అక్కడ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ మేన్స్ ఫీల్డ్ కూపర్, బ్యాంక్ డైరెక్టరు సర్ బెర్నార్డ్ లోవెల్ ఆయనకు స్వాగతం చెప్పారు.

ఇరువురు రష్యన్ వ్యోమ గాముల సంకేత ధ్వనిని వినిపించడానికి సర్ బెర్నార్డ్ రాష్ట్రపతిని "లెక్చర్ రూం"కు తీసుకు వెళ్ళారు.

రష్యన్ రోదసి యాత్రికులు ఒ సమయంలో బ్రిటిష్ గగన సీమ దాటి పయనిస్తూండడం కారణంగా రాష్ట్రపతి వారి కంఠధ్వనిని స్పష్టంగా వినలేక పోయారు.

తరువాత సర్ బెర్నార్డ్ రాష్ట్రపతిని ప్రయోగశాలలకు తీసుకు వెళ్లి అక్కడ జరుగుతున్న పరిశోధనాకృషిని వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న ఒక ప్రయోగ భాగంగా చంద్రమండలంలోని అభిముఖం చేసి పెట్టబడిన రేడియో టెలిస్కోప్‌ను కూడా రాష్ట్రపతి చూచారు. ఈ టెలిస్కోప్ చంద్రోదయం మొదలుకొని అస్తమయం వరకు చంద్రమండలాన్ని ప్రతి నిముషం సవివరంగా పరిశీలన సాగిస్తూ ఉంటుంది.

రాష్ట్రపతి జోడ్రెల్ బ్యాంక్ ఖగోళ పరిశోధనా కేంద్రంలో ప్రయోగశాలలు సందర్శిస్తున సందర్భంలో పరిశోధనాకృషిలో నిమగ్నురాలై ఉన్న ఒక యువతిని రాష్ట్రపతి పలకరించారు.

"ప్రథమ రోదసీ మహిళ గురించి మీకు తెలుసా" అని రాష్ట్రపతి ప్రశ్నించగా ఆమె తెలియవున్నవి "తెలుసు" అని సమాధానం చెప్పారు.

రాష్ట్రపతి అక్కడినుండి మాంచెస్టర్ యూనివర్సిటీకి వెళ్లి తమ గౌరవార్థం వైస్‌ఛాన్సెలర్ ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

విందు తరువాత ఇండియా హైకమీషనర్ ఏర్పాటు చేసిన స్వాగత సభలో రాష్ట్రపతి భారతీయ విద్యార్థులను కలుసుకొన్నారు.

ఇండియా హైకమిషనర్ శ్రీ యం. సి. చాగ్లా ఏర్పాటు చేసిన ఈ స్వాగత సభకు వందమంది భారతీయ విద్యార్థులు హాజరైనారు.

మాంచెస్టర్ నగరంలో 470 మంది భారతీయ విద్యార్థులు యూనివర్సిటీలో అధ్యయనం సాగిస్తున్నారు.

మేయరు విందు

మాంచెస్టర్ నగరమేయర్ రాష్ట్రపతి గౌరవార్థం విందుఏర్పాటు చేశారు.

విందు అనంతర డాక్టర్ రాధాకృష్ణన్ ప్రత్యేకరైలులో బిర్మింగ్‌హామ్ రోడ్డు స్టేషన్‌కు వెళ్ళి అక్కడ బ్రిటన్ ప్రథమ అణుశక్తి కేంద్రాన్ని రేపుసందర్శిస్తారు.

నిన్న బ్రిటన్ కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖ మంత్రి డంకన్ సాండ్స్ డూక్ అతిథిగా అతని ప్రాచీన రాజప్రాసాదమైన చాట్స్ వర్త్ భవనంలో పూర్తి విశ్రాంతి తీసుకొన్నారు.

డెర్బీషైర్‌లో గల ఈ భవనానికి రాష్ట్రపతి రాక సందర్భంగా ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన అతిథులలో బ్రిటిష్ ప్రధాని హ్యారోల్డ్ విల్సన్ సతి లేడీ డొరతి మాక్మిలన్ కూడా ఉన్నారు.

రష్యా రోదసి ప్రయోగాలపై బ్రిటన్ శాస్త్రవేత్త వ్యాఖ్య

రాష్ట్రపతి ఇక్కడికి చేరుకోవడానికి ముందు వైస్‌ఛాన్సెలర్ సర్ బెర్నార్డ్‌లో వెల్ రాష్ట్రపతితో పర్యటిస్తున్న భారతీయ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సోవియట్ రోదసీ ప్రయోగం ఇంతటితో సమాప్తం కాలేదని, చంద్రమండలంలోకి మానవుని పంపాలన్న సోవియట్ పరిశోధనా ప్రయోగాలలో ఇది ఒక భాగమని అన్నారు.

చంద్రమండలం లోకి మానవుని పంపడానికి ముందు భూమిచుట్టు దూరపు కక్ష్యలలోకి మానవుని పంపుతూ తిరిగి భూమిపైకి రప్పించడం జరుగుతూ ఉంటుందని ఆయన అన్నారు.

రోదసిలోకి మూడవ వ్యక్తిని పంపడమో, లేక తెరష్కోవా, బైకొవ్‌స్కీ రోదసీ వౌకలను కలిపివేయడమో జరుగవచ్చునని కూడా తాను భావిస్తున్నట్టు ఆయన తెలిపారు.

కలకత్తాలో గాంధీజీ నిరశనదీక్ష వహించిన గృహం

వినోబా సందర్శన

కలకత్తా, జూన్ 17 (పి.టి.ఐ.)

భూదానోద్యమ నాయకుడుఆచార్య వినోబాభావే, పట్టణం తూర్పుప్రాంతంలోని బేలియాఘాట్‌లోని చారిత్రాత్మక గృహాన్ని నేడు సందర్శించారు. 1947 ఆగస్టులో మత కల్లోలాలు జరిగిన సందర్భంలో మహాత్మాగాంధీ ఈ గృహంలోనే ప్రాయోపవేశం చేశారు.

ప్రాతః కాలపు పదయాత్ర చేస్తూ ఆచార్యభావే అయింటిలో కొంతకాలం గడిపారు.

మొదట్లో మహాత్మాగాంధీ పన్నిహిత అనుయాయి అయిన శ్రీ సతీష్ చంద్రదాస్ గుప్తను శ్రీ వినోబాభావే కలుసుకుని పదిహేను నిముషాల పాటు ఆయనతో సంభాషణలు జరిపారు.

మడికొండ సమితి ప్రారంభోత్సవం

వరంగల్, జూన్ 17 (పి.టి.ఐ.)

ఆహారోత్పత్తిని పెంచటానికి అధునాతనమైన శాస్త్రీయ పద్ధతులను అవలంబించవలసిందిగా రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నిన్న వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు సమీపంలో ఉన్న మడికొండ పంచాయతీ సమితికి మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

వ్యవసాయ కార్యక్రమంలో మితిమీరిన వ్యయం గురించి రెవెన్యూమంత్రి ప్రస్తావిస్తూ వ్యవసాయదారులకు తమ ఉత్పత్తులకు అనురూపమైన ధరల గిట్టుబాటుపై తగిన హామీఉండాలని ఆయన అన్నారు. మేలిరకం విత్తనాలు, ఎరువులను అదనుకు సరఫరా చేయగలిగినట్లైతే ఉత్పత్తులను అధికం చేయటానికి రైతులను ప్రేరేపించగలదని అన్నారు.

ప్రజలు స్వయంసహాయం ద్వారా తమస్థితిగతులను మెరుగు పరచుకోవటానికి పంచాయతీ రాజ్యం అవకాశం కలిగిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

తమపనరులను అధికంచేసుకుని ప్రయోజనం పొందటానికి వారికి తగినంత స్వేచ్ఛ ఉన్నది. అని కూడా ఆయన అన్నారు.

గ్రామాల అభివృద్ధి అన్నది పెద్ద పనిలనీ, దీనికై అధికారులు అనధికారులు కలిసికట్టుగా పనిచేయవలసి ఉంటుందని మంత్రి అన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారి ప్రసంగిస్తూ మడికొండలో ప్రవేశపెట్టిన సాంద్ర వ్యవసాయ పద్ధతిని సర్వినియోగం చేసుకోవటంద్వారా వ్యవసాయాన్ని అధికంచేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 16 వ తేదీన కాకినాడలో 20 వ ఆంధ్రప్రదేశ్ సహకార మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

వైద్యుల రమణరావు పై "ఈస్టరన్ పెయింట్స్" అభియోగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 17

మర్యాదస్థులైన వ్యక్తులను భయపెట్టి డబ్బు లాగడానికి ప్రయత్నించాడన్న నేరంపై ఒకవార పత్రిక సంపాదకుణ్ణి పోలీసులు నేడు ఆరవ నగర మెజిస్ట్రేటు శ్రీ ఐ. రామనారాయణ రెడ్డి సమక్షంలో హాజరు పరచారు.

భారత శిక్షా స్మృతి 384, 385 నిబంధనల కింద హిమాయత్ నగర్ పోలీసులు "ఆంధ్రా హెరాల్డ్" సంపాదకుడు వైద్యుల రమణరావుపై నేడు పై కోర్టులో చార్జి షీటు దాఖలు చేశారు.

మేజిస్ట్రేటు కేసును విచారణకు స్వీకరించి, సమన జారీ చేయవలసిందిగా ఉత్తర్వులిస్తూ నిందితుడు జూన్ 20 వ తేదీనాడు కోర్టులో హాజరు కావాలని ఆదేశించారు.

నిందితుడు తన వత్రిక "ఆంధ్రా హెరాల్డ్" 1962 ఏప్రిల్ ఒకటో తేదీ నాటి సంచికలో "ఈస్టరన్ పెయింట్స్ కుంభకోణం", "ఏనిటే అల్లూరి బండారం బట్టబయిలు" అన్న శీర్షికల క్రింద ఒక వార్త ప్రకటించాడని, ఆ వార్త "ఈస్టరన్ పెయింట్స్" సంస్థ మేనేజరు శ్రీ వి. కృష్ణమూర్తి వరువు ప్రతిష్ఠలకు భంగకరమైనదిగాను, ఆయన పైన తప్పుడు ఆరోపణలతో కూడుకున్నదిగాను ఉన్నదని చార్జిషీటు పేర్కొంటున్నది.

1963 సంవత్సరం ఏప్రిల్ 24న నిందితుడు శ్రీ కృష్ణమూర్తిని అతని ఇంటికి వచ్చి కలుసుకొని ప్రకటించిన వార్తను చూపి 400 రూపాయలు ఇవ్వాలని అడిగాడని డబ్బు ఇవ్వనట్లయితే అతనికి వ్యతిరేకంగా ఇలాంటి వ్యాసాలు వ్రాసి ప్రకటిస్తూ ఉండగలనని బెదరించాడని, ఆ వ్యాసాలవల్ల అతనికి అతని సంస్థకు అపఖ్యాతిరాగలదని బెదరించాడని కూడా చార్జి షీటు పేర్కొన్నది.

తన పరువు మర్యాదలకు భంగం కలిగించి సంస్థ పేరు ప్రఖ్యాతులకు నష్టం కలిగిస్తాడన్నభయం కొద్దీ శ్రీ కృష్ణమూర్తి నిందితునికి 150 రూపాయలు ఇచ్చి ఇకముందు తనను అవస్థ పెట్టవద్దని బ్రతిమాలు కున్నాడని కూడా చార్జి షీటు పేర్కొన్నది.

ఆ తరువాత మళ్లీ ఏప్రిల్ 30వ తేదీన నిందితుడు శ్రీ కృష్ణమూర్తి దగ్గరికివచ్చి తక్కిన 250 రూపాయలు ఇవ్వమని అడిగాడని, అడిగిన డబ్బు చెల్లించనట్లయితే వచ్చే సంచికనుండి వ్యాస పరంపర ప్రారంభిస్తానని బెదరించాడని చార్జి షీటు తెలిపింది.

నిందితుడు పై విధంగా బెదరించిన తరువాత శ్రీ కృష్ణమూర్తి మెజిస్ట్రేటు కోర్టులో ఫిర్యాదు చేసుకొన్నారని, దర్యాప్తు జరిపి అవసర చర్య గైకొనవలసిందిగా కోర్టు నగర పోలీసు శాఖను ఆదేశించిందని కూడా చార్జి షీటు తెలిపింది.

హిమాయత్‌నగర్ పోలీసు స్టేషన్ సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ శేషాచలం, చార్జి షీటు రాశారు.

దురాక్రమణను స్థిరపరచుకొనే యత్నం

లడక్‌లో చైనా చౌకీల స్థాపనపై భారత ప్రభుత్వ ఆక్షేపణ

న్యూఢిల్లీ, జూన్ 17. (పి టి ఐ)

లడక్‌లో చైనీస్ ప్రభుత్వం తన దురాక్రమణను స్థిరపరచుకోవడానికి, యత్నిస్తున్నదని, ముందు దురాక్రమణకు ప్రాతిపదికను నిర్మిస్తున్నదని భారత ప్రభుత్వం నేడు ఆరోపించినది.

నేడిక్కడ ప్రచురించిన జూన్ 14 వ తేదీ నాటి లేఖలో భారత ప్రభుత్వం లడక్‌లోని స్పాంగూర్, రెజాంగ్లా ప్రాంతాలలో చైనీస్‌దళాలు కొనసాగిస్తున్న అతిక్రమణలు, కవ్వింపు చర్యలు "1959 వాస్తవాధీన ప్రాంతరేఖ" అనబడే రేఖకు చైనాసేనలు 20 కిలోమీటర్లు వెనక్కి వెళ్ళాయన్న చైనీస్ ప్రభుత్వం చేసుకొంటున్న ప్రచారం అబద్ధమని రుజువు పరుస్తున్నాయని పేర్కొన్నది.

స్పాంగూర్ ప్రాంతం ఎల్లప్పుడూ చైనీస్ భూభాగంలోనిదే నంటూ చైనా జూన్ 2వ తేదీనాడు వ్రాసిన లేఖకు సమాధానంగా భారత ప్రభుత్వం ఈలేఖ పంపినది.

1962లో ఆ ప్రాంతంలోని భారత స్థానరాలపై భారీయెత్తున దాడి జరిపి స్వాధీన పరచుకొనడానికి ముందు స్పాంగూర్ ప్రాంతం ఎన్నడూ చైనా భూభాగంలో లేదని అంటూ ఆలేఖ చైనీస్ వాదాన్ని తీవ్రంగా ఖండించినది.

ఆక్షేపణ

కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా కాలరాచి నిస్సైన్యీకృత మండలంలో చౌకీలు ఏర్పాటు చేసినందుకు ఆ లేఖలో భారత ప్రభుత్వం చైనాకు ఆక్షేపణ కూడా తెలిపినది.

కొలంబో ప్రతిపాదన ప్రకారంనిస్సైన్యీకృత మండలంలో ఉభయ ప్రభుత్వాలు స్థాపించే సివిల్ చౌకీల సంఖ్య స్థలాల సంప్రదింపుల ద్వారా నిర్ణయించుకోవలసి ఉంటుంది,

ఆప్రాంతంలో సివిల్ చైనీయుల స్థాపనను కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించే వరకు భారత ప్రభుత్వం వాయిదా వేయగా చైనా మాత్రం కొలంబో ప్రతిపాదనలపట్ల "క్రియాత్మక సుముఖతై ఖరిని". అవలంబిస్తున్నామని, సూత్ర ప్రాయంగా" వాటిని ఆమోదించామని చెబుతూనే ఏక పక్షంగా సివిల్ చౌకీలనబడేవి స్థాపించినదని ఆ లేఖ పేర్కొన్నది.

1959 నుండి (1959లో చైనా అతిక్రమణ అక్సాయ్‌చిన్ రోడ్డువరకే పరిమితమై ఉన్నది) లడక్‌లో చైనా అతిక్రమణలు ఎలా జరిగాయో వరుసగా పేర్లని ఆలేఖ 1962 వరకు వాస్తవాధీన ప్రాంతరేఖ అంటూ లడక్‌లో ఏదీ లేదని, చైనా వారు చెప్పే 1959 వాస్తవాధీన ప్రాంతరేఖ అనేది 1962 శీతాకాలంలో ఇండియాపై భారీఎత్తున దండయాత్ర జరిపినఫలితంగా ఏర్పాటు చేసినదేనని ప్రకటించినది.

1960–1961 మధ్యలో అంటే భారత చైనా అధికారుల మధ్య చర్చలు సాగుతున్న సమయంలో చైనా సూచనపై భారత ప్రభుత్వం అగ్రగామి గస్తీ దళాలను పంపడం మానివేసినదని అప్పుడు చైనావారు దొంగచాటుగా ముందుకు వచ్చి చిప్ చాప్ నది ప్రాంతంలో ఒకటి, దంబుగురు. న్యాగ్జూలలో రెండు చౌకీలు ఏర్పాటు చేశారని ఆ లేఖ పేర్కొన్నది, అయినప్పటికీ, లఖ్సాయ్ చిన్‌రోడ్డుకు ఇవతలి వైపున కొన్ని చౌకీలు ఏర్పాటు చేసినప్పటికీ 1961లో వాస్తవాధీన ప్రాంతరేఖ అనేదేదీ ఏర్పాటు లేదు. మీదు మిక్కిలి 1959 వాస్తవాధీన ప్రాంతరేఖ అనేది అసలే లేదని ఆలేఖ స్పష్టీకరించినది.

చైనా నిర్బంధితుల మూడవ జట్టు నెలాఖరులోగా స్వదేశ పయనం

న్యూఢిల్లీ, జూన్ 17 (పి టి.ఐ.)

స్వచ్ఛందంగా స్వదేశానికి తిరిగి వెళ్లదలచిన చైనా నిర్బంధితుల మూడవ జట్టును ఈనెలాఖరు నాటికి స్వదేశానికి పంపనున్నట్టు ఇక్కడ తెలిసినది. ఇందు నిమిత్తం ఇప్పుడు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

దిబ్రూఘర్ శిబిరంలోని చైనీస్ నిర్బంధితులు, వారి కుటుంబ సభ్యులు అయిన సుమారు 1300 మంది చైనీయులను రెండు జట్లలో ఇదివరకే చైనాకు పంపివేశారు.

గత అక్టోబర్ 20 వ తేదీనాడు ఇండియా ఉత్తర సరిహద్దుపై చైనా దాడి జరిపినదానితో ఈ దేశంలో ఉన్న చైనీయులు తమ స్వదేశానికి వెళ్ళదలచినట్టయితే వారికి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందని భారత ప్రభుత్వం ప్రకటించినది ఇండియా నుండి వెళ్ళకూడదనుకొన్న వారిని ఒప్పించడానికి ఒత్తిడి చేయడం కాని, ఆశలు చూపడం కాని జరగదని అదే సమయంలో స్పష్టీకరించినది.

ఆవిధానాన్ని గట్టిగా ఆచరణలో పెట్టటం జరిగినదని అధికారికంగా నేడిక్కడ తెలిపారు.

ఈ పరిస్థితులలో చైనీయుల పంపివేతపై ఇండియా ఒప్పందాన్ని ఉల్లంఘించినదన్న చైనా ఆరోపణ బొత్తిగా నిరాధారమైనదని, పైగా నిర్బంధితుల పరటాయింపు గురించి ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు ప్రారంభం కాకముందే ఇండియా తన విధానాన్ని ప్రకటించినదని ఆప్రతినిధి పేర్కొన్నారు.

మాక్మిలన్ నిశ్చింతా వైఖరి వహించారని విల్సన్ ఆరోపణ

తున్న శ్రీ మాక్మిలన్ "నేను గౌరవ ప్రదంగానే ప్రవర్తించానని నాకు తెలుసు" అని ప్రకటించారు.

మాజీ యుద్ధతంత్ర మంత్రి జాన్ ప్రొఫ్యూమో కీలర్‌తో తనకు అనుచితమైన సంబంధం ఏమీ లేదని పార్లమెంట్‌లో ప్రకటించినప్పుడు ఆ యన అబద్ధమాడాడని భావించడానికి భద్రతాధికారులుకాని పోలీసులు కాని ఎప్పుడూ సూచనకూడా చేయలేదని మాక్మిలన్ అన్నారు.

అంతకుముందు క్రిక్కరిసి ఉద్రిక్త వాతావరణంతో కూడుకున్న సభలో ప్రతిపక్ష నాయకుడు హెరాల్డ్ విల్సన్ ప్రసంగిస్తూ సోవియట్ దౌత్యాధికారి కెప్టెన్ జార్జి ఇవనోవ్ ఉండుడు గత్తె కూడా అయిన క్రిస్టీన్‌తో ప్రొఫ్యూమో ప్రేమోదంతం విషయంలో "జాతి పద్రతతో వెలగాటమాడే వైఖరిని" అవలంబించారని ఆరోపించినప్పుడు శ్రీ మాక్మిలన్ విసన వజనులై కూర్చున్నారు.

నిశ్చింతా వైఖరి

కామన్స్ సభకు ప్రొఫ్యూమో అబద్ధాలు చెప్పిన రోజులు ఒకనాడు ముందు లేబర్ నాయకులు తనకు సమర్పించిన ఒక పత్రం విషయంలో మాక్మిలన్ "నోమరి. నిశ్చింతా వైఖరిని" అవలంబించారని శ్రీవిల్సన్ ఆరోపించారు.

"అసహ్యం పుట్టించే ఈ సత్రంలో" ప్రొఫ్యూమోను క్రిస్టీన్‌పు ఇవనోవ్‌కు పరిచయం చేసిన డాక్టర్ స్టెఫన్ వార్డ్‌తో లేబర్ పార్టీ సభ్యుడొకరు జరిపిన సమావేశం వివరాలు ఉన్నాయని శ్రీవిల్సన్ అన్నారు.

ఇంకా బయట పడవలసినవేమైనా ఉన్నాయా అని విల్సన్ మాక్మిలన్‌ను నిలదీశారు. ప్రధాన్యానికి ఇప్పుడు తెలిసినదంతా మీరు చెప్పారాలేక బయటికి పొక్కకుండా చివర దాటంలో జరిగే ప్రయత్నంలో ఇంకా ఏమైనా నిగలదు పున్నారా అని ఆయన ప్రశ్నించారు.

మాక్మిలన్ ఏచారం

ఏ మన్ను జారు సమర్థించుకొంటూ మాక్మిలన్ ఈ జరిగినదంతా ప్రభుత్వాధినేతగా తనకు తీవ్రమైన బాధాకరమైన విన్నటో నయంగానే గాయాన్ని కలిగించినదని అన్నారు.

క్రిస్టైన్ ఇవనోవ్ మిత్రురాలైన డాక్టర్ వార్డ్‌తో సంబంధం పెట్టుకోవడం పమాదకరమని 1961 లోనే సంత్రి వర్గంలోని ఉన్నతాధికారి ఒకరు ప్రొఫ్యూమోను హెచ్చరించారని మాక్మిలన్ వెల్లడించారు. అప్పటికి భద్రతాధికారులు క్రిస్టీన్ కీలర్ గురించి ఇంకా వినలేదు.

ప్రొఫ్యూమోతాను అమాయ కుడనని అంటే తాను నమ్మానని శ్రీ మాక్మిలన్ అన్నారు. కీలర్‌తో ఆయన సంబంధాల గురించిన వదంతులపై తాసే ప్రొఫ్యూమోతో వ్యంగంగా మాట్లాడలేదని ఎందుకంటే కన్సర్వేటివ్ పార్టీ చీఫ్ విప్ (పార్టీ మేనేజర్)తో, ప్రభుత్వ న్యాయశాఖాధికారులతో ఆయన ఎక్కువ స్వేచ్ఛగా మాట్లాడ గలుగుతాడని భావించామని అన్నారు.

తాను మంత్రివర్గం నుండి రాజీనామా ఇవ్వవలసి ఉంటుందా అని ప్రొఫ్యూమో చీఫ్ విప్‌ను అడిగారని, వదంతులు నిజం కానట్టయితే రాజీనామా అవసరం లేదని ఆయన చెప్పటం సరిగానే ఉన్నదని మాక్మిలన్ అన్నారు.

రిసీ సీ ఎరుగని విషయం

ఈ వ్యవహారంపై కామన్స్ సభలో చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ విల్సన్ ఇది కనీవినీ ఎరుగని ఉదంతం అని అన్నారు

ఈ ఉదంతంలో వెల్లడైన అంశాలు జాతికి దిగ్భ్రమ కలిగించాయన్నారు.

క్రిక్కరిసిఉన్న కామన్స్ ఛేంబర్‌లోకి మాక్మిలన్ ప్రవేశించినప్పుడు కన్సర్వేటివ్ పార్టికి చెందిన సభ్యులు మాత్రం కుష్టంగా హర్షధ్వనులు చేశారు.

ఇందుకు భిన్నంగా శ్రీ విల్సన్‌కు ఆయన అనుయాయులు ఘనంగా స్వాగతం చెప్పారు.

తమ ప్రసంగం కొనసాగిస్తూ శ్రీ విల్సన్ సభముందున్న అంశం ఒక మంత్రి ప్రైవేట్ జీవితం కానీయండి మంత్రిగా ఉన్న వ్యక్తి 21 సంవత్సరాల హోమ్‌లో సర్వీసులో తనకు అనుచిత సంబంధం పడి కాలేదని బుద్ధిపూర్వకంగా అబద్ధమాడారని అయన అన్నారు

ఈ చర్చలో ఇంకా ఇతర మంత్రేకాని ఏ విధంగానైనా సంబంధం కలిగి ఉన్నారా అన్నదే మాకు కావలసినది అని ఆయన అన్నారు

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

హైదరాబాదు, జూన్ 17 (ఏ.ఎస్.ఎస్)

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, వాయిదా వేయబడిన మామూలువారి సర్వసభ్య సమావేశం జూన్ 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు దారుష్షఫాలోని కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

కార్మిక సంబంధాలబిల్లుపై బ్రిటిష్ గయానాలో ఒప్పందం

జార్జిటౌన్, జూన్ 17 (రాయిటర్)

బ్రిటిష్ గయానాలో వివాదాస్పదమైన కార్మికసంబంధాల బిల్లువిషయంలో ఉన్న అవరిష్కృతమైన విషయాలపై (పనుత్వం, ప్రతిపక్షం, యూనియన్‌లను సంబంధించిన ప్రతినిధుల సంయుక్త సంఘం ఒక అంగీకారానికి వచ్చినట్టు నేడిక్కడ తెలిసింది.

నిన్న కుదిరిన ఈ ఒప్పందాన్ని ప్రధానమంత్రి శ్రీ జాక్సన్ చెడ్డీజగన్ మరి నిన్న సంతకాలుచేశారు. వివాదానికి సంబంధించిన యూనియన్ కార్యవర్గసభ్యులు పరిశీలించవలసి ఉంది.

కార్మిక సంబంధాల బిల్లును వ్యతిరేకిస్తూ సరిరెండు నూపాలుగా కార్మికులు ఇక్కడ పారిశ్రామికమ్మె జరుపుతున్నారు ఈ బిల్లు మూలంగా యజమానులు ఏ ఏ యూనియన్లను గుర్తించాలో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి సంక్రమిస్తుందని యూనియన్లు ఆరోపించటం జరిగింది.

ఇండియా ఆయుధ సేకరణ

అమెరికాలోని ఒక స్నేహితుని వద్ద నుంచి నాకు ఒకఉత్తరం వచ్చింది. అది చాలా సుదీర్ఘమైనది. దానిలోని అంశాలన్ని చెప్పి మిమ్మల్ని విసిగించదలచుకోలేదు. సారాంశం మాత్రం చెబుతాను. అదైనా ఎందుకు చెబుతున్నానంటే ఈనాడు మనల్ని అందర్నీ సతమతంచేసే ప్రశ్నలి వంటివే అయినా కూడా ఆలేఖలో అడిగారు. కాబట్టే ఆ అమెరికా మిత్రుడు ఏమని వ్రాశాడంటే: మీరాష్ట్రపతిఅమెరికావచ్చి మీకుఈనాడు ఎదుర్కొనవలసివస్తున్న విషమపరిస్థితులను గురించి ప్రస్తావించారు. రాష్ట్రపతి రాకకుపూర్వం మీ దేశపు మంత్రులలో ఒకరు కూడా వచ్చారు. ఆ యుధ సహాయం కోరడానికే ఆయన వచ్చి ఉంటారని నా నమ్మకం ఆ మంత్రిగారి రాకకు పూర్వం భారత ప్రభుత్వ అధికార బృందాలవారు కూడా వచ్చి జెట్ విమానాలూ, తుపాకులూ, టాంకులూ మొదలైన ఆయుధ సామగ్రి ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీల నిర్మాణానికి కావలసిన బుణాల షరతులను గురించి మంతనాలు సాగించారు. ఇదంతా చూస్తే మాకు వింతగా కనిపిస్తోంది. ఎందుచేతనంటే భారతదేశం విషయమై మాకు పర్వదిన అభిప్రాయమే లేదు. ఆధ్యాత్మికి, చింతనలో శాంతికాముకు

ఆంగ్లమూలం

శ్రీ నుష్వంత్ సింగ్

లైన ప్రజలు వివరించే దేశమని మా అభిప్రాయం ఆ భావానికి విరుద్ధంగా మీ ప్రతినిధులు వచ్చి ఆయుధాలుకోరుతూంటే వింతగాఉండదూమరి. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే దేశం స్వతంత్రమై 16 యేళ్ళయింది. కదా. ఇన్నాళ్ళబట్టి మీరేంచేస్తున్నారా అని?—అంటూ వ్రాసేడు అమెరికా మిత్రుడు. ఇలాంటి ఉత్తరానికి మీరు ఎలా జవాబు వ్రాస్తారో చెప్పండి చూద్దాం.

నేను వ్రాయదలచిన సమాధానం మాత్రం ఇది. ఏ మాత్రమూ సైనిక మనస్తత్వం లేకుండా శాంతికాముకులుగా ఉండడంవల్ల చారించిన ముప్పేఇది. మేముస్వతంత్రులంకాగానే ప్రజాస్వామిక రిపబ్లిక్ రూపొందాలని నిశ్చయించుకున్నాము. ఈ నాటికీ మేము సర్వసంసోధిళారాలుగల ప్రజాస్వామిక గణతంత్ర పరిపత్తుగానే ఉంటున్నాము ఇరుగు పొరుగున ఉన్న దేశాలలో ప్రజాస్వామిక జీవనానికి తిలోదకాలిచ్చి జీవిక వాక్కులకి స్వస్తి చెప్పి సైనికాధికారుల నియంత్రణాలు నెలకొల్పుకుంటే మేము దేశంలో నిరుపేదలందరికీ సమానమైన హక్కులిచ్చాం జాతిమత స్త్రీ పురుష విభేదాలతోగాని ఆర్థిక వ్యత్యాసాలతోగాని నిమిత్తంలేకుండా అందరికీ సమానమైన హక్కులు లభిస్తున్నాయి భారత దేశంలో. ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగనంతమంది ఓటర్లు పాల్గొనేందుకు అవకాశం లభించిన సాధారణ ఎన్నికలు మూడుసార్లు జరిగాయి మాదేశంలో మాకు పత్రికా స్వాతంత్ర్యం ఉంది. ప్రభుత్వం ఏంచేస్తుందోనన్న భయం ఆక్కరలేకుండా స్వేచ్ఛగా మనోభావాలు వ్యక్తీకరించ కలిగిన అవకాశాలు ఉన్నాయి మాకు దారిద్ర్యాన్నీ నిరక్షరాస్యతనూ శాంతియుత పద్ధతుల ద్వారా నిర్మూలించడానికి కంకణంకట్టుకున్నాం, తమ ప్రత్యేక హక్కులను వదులుకోవలసిందిగా సంస్థానాధీపులకు సచ్చిచెప్పాం, వారూ ఇచ్ఛాపూర్వకంగా తమహక్కులను వదులుకున్నారు. అంతేకాదు దేశాభ్యుదయం సాధించేందుకై ప్రణాళికలు వేసుకున్నాం. గడచిన 16 యేళ్ళలో మా పంచవర్షప్రణాళికలు జలవిద్యుచ్ఛక్తి, ప్రాజెక్టులూ నిర్మించుకున్నాం. వస్త్రాలూ చక్కెర ఎరువులూ, ఉక్కూ, మోటారు కార్లూ, వాహనాలు ఒకటేమిటి ఏతిళాలపైనే అవి ఉత్పత్తి చేసుకునేందుకై లెక్కలేనన్ని కర్మాగారాలు కట్టుకున్నాం మావంటి చిక్కులు ఎదుర్కొనే ఇరుగు పొరుగు దేశాలలో జరిగిన దానితో పోల్చిచూస్తే మేము సాధించిన ప్రగతి అత్యద్భుతమైనదనే చెప్పాలి. మేం సాధించిన ఈ విజయాలన్నీ ప్రజలను బలవంతం చేయకుండా కార్మిక శిబిరాలలో దండించి పని చేయించకుండా శాంతియుత పద్ధతుల ద్వారా సాధించినవి కావడమే మాకు గర్వకారణం. మా కర్మాగారాలలోని కార్మికులు స్వేచ్ఛా జీవులు తమ కార్మిక సంఘాలద్వారా యజమానులతోనూ, ప్రభుత్వంతోనూ రాయబారాలు నడపి తగాదా లేమైనా ఉంటే పరిష్కరించు కుంటూంటారు. మా రైతులు ఇష్టం వచ్చిన పైరులు వేసే సంటలు అనుభవించవచ్చు. ప్రభుత్వంవారికి కావలసిన పథకాలూ, సలహాలూ, ఇతర సహాయమూ మాత్రం చేస్తుంది.

ఇప్పటికి మాటనాడు ఈదుర్దశ దాపురించడానికి కారణం— "మన ఇతరుల పట్ల సద్భావంతో ప్రవర్తించినప్పుడు వారు మాత్రం అదే విధంగా ప్రవర్తించ [illegible]

(మిగతా [illegible])

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 41255
100 కలోగా 9ముల తూకం

సోమవారం 17-6-1963

దస్సి బియ్యం కొ:	64-00	5.00
దస్సి బియ్యం పా:	68-00	76-00
దొడ్డు బియ్యం	50-00	58-00
వరంగల్ సూపర్ ఫైన్	75-00	80-00
అక్కులు	53-00	58-00
19 నెం బి:	58-00	58-00
ఢిల్లీ గోధుమలు	64-00	66-00
జెల్ల జొన్నలు	42-00	47-00
తెల్ల జొన్నలు	80-00	88-50
తెల్ల " 2 రకం	81-50	83-50
పసుపు	145-00	146-00
పెద్ద కందులు	64-00	58-00
ఎర్ర కందులు	59-00	60-50
పెసలు	43 5	44-50
మినుములు	70-00	6 00
పెసరగుడ	44-00	46.25
ఉలవలు	81-00	82-0
శెనగలు	95-00	1 5.00
మిర్చి	225	305-0
చింతపండు కొ	48.0	70
ఉల్లి గడ్డ	20	26 25
గోధుమలు బి	55-00	65-00
మక్క గోధుమలు	2-0	54-00
శనగలు	46-00	48-00
నువ్వులు	95	6-0
యిలాతి చలుకు	78-00	8-0
పెద్ద యిలాతి	109-00	110
అముదాలు	69-0	68 25
వత్తిగింజలు	86-50	88-50
కూలి	18-50	—
పెద్ద కందిపప్పు	85-00	90-00
చిన్న కందిపప్పు	79-00	80-00
మినుప పప్పు	100-00	105-00
పెసర పప్పు	60-00	65-00
శెనగ పప్పు	68-00	66-0
పిరి శెనగ పప్పు	78-00	75-00
అంక పప్పు	48-00	60-00
రవియోలు	70-00	80-00
ఇలాతి కాయి	68-00	70-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 17

ఆస్ట్రేలియన్ వెండి రేటు	237.0
వెండి	100-0
పాదరసం	85
కర్పూరం	15.5
పంచదారలు	810-0
యిరియాలు	147-0
బంగారు	665 00
నిలవ	2 8
కగరం	26-0

నూనె గింజలు రేటు

వేరుశెనగ పెద్దది	—
నిజాం	45 50
కోరమాండల్ రేటు	50 00

నూనెగింజలు (వాయిదా

అవిసె పెద్దది	87 62
చిన్నది	87 62
ఆముదాలు (రుబాగ్రు)	81 75
" పెద్దది	80-50
వేరుశెనగ నూనె రేటు	19-75
అవిసె నూనె	14.75
కొబ్బరినూనె	27.6
ఆముదం (మొదటిరకం)	14-0
" (రెండవరకం)	13-85

జపాన్ అంగీకారం

(1వ పేజీ తరువాయి)

తెలిపారు.

వరిపారు అభివృద్ధికి సాంకేతిక సహాయం మార్గదర్శకత్వం చేయడానికి బదులుగా జపాన్ నుండి 5 లక్షల టన్నుల ఎరువులు భారతదేశం కొవాలన జపాన్ వ్యవసాయ మంత్రి సూచించారు.

భారతదేశంలో ప్రస్తుతం జపాన్ సహాయంతో నెలకొల్పిన వ్యవసాయ కేంద్రాలు ఉన్నాయని మరో పది కేంద్రాలు స్థాపించాలని భారతదేశం కోరుతున్నదని శ్రీపాటిల్ చెప్పారు.

శ్రీపాటిల్ జపాన్‌లో అయిదు రోజుల పాటు పర్యటించే కార్యక్రమం పైన స్వదేశానికి వెళుతూ అమెరికా నుండి ఇక్కడికి వచ్చారు.

అల్జీర్స్‌లో పోర్చుగల్ దౌత్యకార్యాలయం మూసివేతకు ఉత్తర్వు

అల్జీర్స్, జూన్ 17 (రాయిటర్)

అల్జీర్స్‌లోని పోర్చుగల్ దౌత్య కార్యాలయాన్ని భారత కాలమానం ప్రకారం ఈ రోజు సాయంత్రం 6-30 గంటలనుండి మూసివేయాలని అల్జీరియా ప్రభుత్వం ఆదేశించింది.

పోర్చుగీస్‌కు వ్యతిరేకంగా అంగోలా జాతీయ వాదులను బలపరచి, పోర్చుగల్‌ను బహిష్కరించాలని అదిస్ అబాబా శిఖరాగ్ర సమావేశం లో గైకొన్న నిర్ణయం ఫలితంగా ఈ ప్రకటన చేశారు.

రోదసీయానంలో స్త్రీజాతిదే పైచేయి

బ్రిటన్ మహిళాఉద్యమ నాయకురాలి వ్యాఖ్య

లండన్, జూన్ 17 (ఎ. పి.)

రోదసీయాత్రలుచేసే సామర్థ్యం పురుషులకంటే స్త్రీ జాతికే అధికమనే విషయం శాస్త్రవేత్తలు ఈ ప్రయోగ పరంపర తొలిదశలోనే గ్రహించారని బ్రిటిష్ మహిళా ఉద్యమ నాయకురాలు బారనెస్ సమ్మర్‌స్కీల్ నిన్న రాత్రి వ్యాఖ్యానించారు.

వాలెంటినా రోదసీ విజయంపై ఆమె పై విధంగా వ్యాఖ్యానిస్తూ అంతరిక్ష యానం చేసిన తొలిప్రాణి లైకా ఆడకుక్క కదా అని ఆమె జ్ఞప్తికి తెచ్చారు.

బారనెస్ వయసు 62 సంవత్సరాలు రోదసీయాత్ర మీకు ఇష్టమేనా - అని ప్రశ్నించగా:

"అవును, మా ఆయన కూడా వెంటరాగలిగితే" అని ఆమె సమాధానమిచ్చారు.

రోదసీ జంట భూప్రదక్షిణాలు

(1వ పేజీ తరువాయి)

బైకోవ్‌స్కి కన్న 80 నిముషాలు ముందుగా మేల్కొన్నది వాలెంటినా ఉదయం 6-10 గంటలకు లేచినది. భారత కాలమానం ప్రకారం 10-30 గంటలకు ఆమె 14 ప్రదక్షిణాలు పూర్తి చేసినది.

బైకోవ్‌స్కి 7-30 గంటలకులేచాడు తాను హుషారుగా ఉన్నట్టు సోవియట్ రోదసీ పరిశోధన కేంద్రానికి తెలిపాడు. ఉదయం 8 గంటలకు ఆయన 45 ప్రదక్షిణాలు పూర్తిచేశాడు.

వాలెరీ ఉన్న వోస్తాక్-5 వాల్యా ఉన్న వోస్తాక్-6 రోదసీ నౌకలు రెంటిలోని పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయని అధికార ప్రకటన తెలిపినది,

వోస్తాక్-5 మార్గం మార్చారా ?

లెఫ్టినెంట్ కర్నల్ బైకోవ్‌స్కీ-ప్రయాణిస్తున్న వోస్తాక్-5 రోదసీ నౌక కక్ష్య పశ్చిమానికి 200 మైళ్ళు తిరిగినట్టు క్లెవ్‌లాండ్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎ. ఎస్. జోన్స్ నేడు అన్నారు.

టెలిమెట్రీ పరిశోధనా గారం డైరెక్టర్ ఆయన డాక్టర్ జోన్స్ రష్యన్ రోదసీ నౌకలను పరిశీలిస్తున్నారు.

"ఏదో జరిగిందనడం తథ్యం వోస్తాక్-5 మార్గాన్ని మార్చడానికి ఏదోకీలు తిప్పారు. గత రెండు ప్రదక్షిణాల ఆధారంగా మేము చేసిన లెక్కకన్న ఆయన సరిగా ఒక నిమిషం ఆలస్యంగా ఈప్రాంతంపైకి వచ్చారు" అని ఆయన అన్నారు.

తొలి రోదసీ మహిళతో వోస్తాక్-6 ప్రదక్షిణ మార్గాన్ని మార్చకుండానే తిరుగుతున్నది ఈ రెండు రోదసీ నౌకలు వేర్వేరు ప్రాంతాలలో ఒకదాని కొకటి అడ్డంగా వెళ్ళే రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రదక్షిణాలు చేస్తున్నాయి.

తొలిరోదసీమహిళకు అమెరికన్ పత్రికల ప్రశంసా పరంపర

న్యూయార్క్, జూన్ 17

"అనంత గగనసీమలో నిర్దేశిత సమాగమానికై అంటరోదసి నౌకలలో "సీగల్" "హాక్" సాగిస్తున్న మహత్తర సాహసోపేతమైన అంతరిక్షయాత్రను యానత్రవంచం ప్రశంసాభావంతో అతృతతో గమనిస్తున్నది" అని న్యూయార్క్ టైమ్స్ వాలెంటినా రోదసీ విజయంపై సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.

ఆ పత్రిక ఇంకా యిలా వ్యాఖ్యానించింది. "ఆ రోదసీ నౌకల సమాగమమే జరిగితే అది అఖిలమానవాళికి స్త్రీపురుషులందరికీ ఘనవిజయమేమానవ మేధస్సు నైపుణ్యం ధైర్య సాహసాలకు పరాకాష్ఠ మనందరికి ఇది అత్యంత హర్షదాయకం. ఇదే ఏదో ఒక జాతి విజయంగా సంకుచిత తత్వంతో స్వోత్కర్షకుపూనుకోవడం విచారకరం. మన రాజకీయ వాయకులుఅంతర్జాతీయ వైషమ్యాల నివారణలో విఫలంకావడం వల్ల, అమెరికన్, రోదసీ యాత్రికుల అచంచల ధైర్య స్థైర్యాలను ప్రశంసించడంలో వెనుకంజ వేయవలసినపనిలేదు, ఈ మహత్తర సాహసవంతులు మనలను సుఖదుఃఖాల పరిధినుండి మహోన్నత స్థాయికి కొనిపోతున్నారు,

సూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ వ్యాఖ్య

"వాలెంటినా ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఎంతటి ప్రశంసకైనా అర్హములే. ఆమెనురక్షితంగా తిరిగి రావాలని మా ఆకాంక్ష" అని న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ వ్యాఖ్యానించింది.

న్యూయార్క్ మిర్రర్ అక్కసు

అయితే న్యూయార్క్ మిర్రర్ మాత్రం పై రెండు పత్రికలకు భిన్నమైన ధోరణిలో రష్యా తమ రోదసీ ప్రయోగాలను గోప్యంగా ఉంచడంపట్ల విచారాన్ని వ్యక్తం జేస్తూ, అమెరికా తన వైఫల్యాలను సైతం యావత్ప్రపంచానికి తెలియ జెప్పిందని ఆ పత్రిక ఆత్మస్తుతికి పూనుకొన్నది.

రోషనలీఖాన్ మృతి

(1వ పేజీ తరువాయి)

కలిగిన అకాలమరణం వల్ల ఆయన కుటుంబానికేగాక, నగరానికి కూడా తీరని నష్టం వాటిల్లింది" అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీ ఖాన్ అంత్యక్రియలకు హాజరైనవారిలో పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ అహమద్ అలీఖాన్. రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ జె.వి. నరసింగరావు, పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ జి. ఎస్. మేల్కొటే డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవనాయక్. అసెంబ్లీ సభ్యుడు శ్రీ బి. రామదేవ్, కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే, కార్పొరేషన్ శాశ్వత కమీషనర్ శ్రీ ధరమ్‌రాజ్ మాథుర్, శ్రీ వి. బి. రాజు బారిస్టర్ అక్బర్ అలీఖాన్, కార్పొరేషన్ ప్రభుత్వాలకు చెందిన పలువురు అధికారులు నివ్వరై ఉన్నారు.

హైదరాబాద్ నగర మాజీ మేయరు శ్రీ రోషన్ అలీఖాన్ నిన్నమధ్యాహ్నం 3-15 గంటలకు గుండెపోటు వచ్చి ఆస్పత్రిలో మరణించారు.

నిన్న సాయంత్రం వరకు ఆయన మామూలుగానే తిరిగారు. రాత్రిగుండెపోటు రావడంతోటే ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు.

శ్రీ రోషన్ అలీఖాన్ వయస్సు 55 సంవత్సరాలు భార్యా ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

పూర్వపు హైదరాబాద్ సంస్థానం రోజులనుండి రాజకీయాల్లో ఉన్నారు, విశాలాంధ్రోద్యమంలో పాల్గొన్నారు. 1959-60లో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు.

మేయర్ పదవీవిమరణ అనంతరం నగరంలో పరిశ్రమల అభివృద్ధికి కృషి చేశారు.

నేడు మధ్యాహ్నం శ్రీ రోషన్ అలీఖాన్ భౌతిక కాయానికి అంత్యక్రియలు జరిపారు.

అంతరిక్ష పరిశోధనలకు తక్కువ ఖరీదు రాకెట్

అంతర్జాతీయ సహకారానికి బ్రిటన్ అభ్యర్థన

లండన్, జూన్ 17

అంతరిక్ష పరిశోధనలకు ఉపయోగపడే తక్కువ ఖరీదు రాకెట్‌ను రూపొందించే కృషిలో ఇతర దేశాలతో సహకరించాలని బ్రిటన్ అభిలషించుతున్నది. వాస్తవ అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనల సదస్సులో బ్రిటన్ ప్రధాని ప్రతినిధి సర్ హోరీ మాసీ యీ సంగతి చెప్పారు.

జూన్ 10న జరిగిన ఈ సదస్సులో ప్రాక్ పశ్చిమాలకు చెందిన 400 మంది శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. తక్కువ ఖరీదు రాకెట్‌ను తయారు చేయడానికి బ్రిటన్ కృషి చేస్తున్నది. ఇప్పుడు-సమూహ రాకెట్‌లు ఒక సంవత్సరంలో తయారయ్యే సూచనలున్నవి. ఒక్కొక్కదాని ఖరీదు పౌ 1,000 లుంటుంది. మామూలు ఉపగ్రహములు వెళ్ళలేని-అంతరిక్షంలో 125 మైళ్ళ ఎత్తువరకూ పోతవి.

ఇట్టి రాకెట్లకు భూమిమీద విస్తృత కేంద్రాలు అవసరంలేదు-వాతావరణం గురించి చాలా వివరాలను ప్రసారం చేస్తవి.

స్వాతంత్ర్యం వచ్చింది మనకేమని అనుకోకండి సర్వశక్తులా దానిని రక్షించుకోండి.

ఇండియా ఆయుధ సేకరణ

(5వ పేజీ తరువాయి)

చేస్తారని అమాయకరంగా నమ్మడం వల్లనే నేమో. మనం ఇతరుల వ్యవహారాలలో నేలు పెట్టనప్పుడు వారు మాత్రం మనతో ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని అమాయకంగా నమ్మడం కూడా అందుకు కారణమేమో మేము ప్రజాస్వామిక జీవనాన్ని పటిష్టం చేసుకుంటూ ఆనకట్టలూ, కర్మాగారాలూ పాఠశాలలూ మొదలైనవి నిర్మించుకుని ప్రజల శ్రేయోభివృద్ధికి పద్ధతుల ద్వారా పాటు పడుతూంటే అటు ఉత్తర సరిహద్దుల్లో ఉన్న పొరుగుదేశం బ్రహ్మాండమైన సైనిక బల సంపత్తి సమకూర్చుకుని మిత్రద్రోహంతో ఒక్కసారిగా విరుచుకుని మీదపడింది. ఇలా జరుగుతుందని మేము కలలో కూడా అనుకోలేదు. అందుచేతనే మేమందుకు సిద్ధంగా కూడా లేము. ఇప్పుడు మేము చేసే ప్రయత్నాలు అన్నీ మరో సారి దాడి జరిగితే ఎదుర్కొనేందుకే. మేము నమ్మే ప్రాతిపదిక సూత్రాలలో విశ్వాసం గలవారినే ఈసహాయంఆర్థిస్తున్నాము ఐతే ఒక్క మాటమాత్రం గుర్తుంచుకో. ఇతరుల సహాయం ఉన్నా లేక పోయినా మా స్వాతంత్ర్యాన్నీ, మా ప్రజాస్వామిక జీవనాన్ని మేము రక్షించుకుని తీరుతాము. అని వ్రాయదలచుకున్నాను ఆ అమెరికా మిత్రునికి.

బరౌనీ నూనెశుద్ధి కర్మాగారాలలో ప్రశాంతత

బరౌనీ, జూన్ 17 (పి. టి. ఐ)

రెండు కంట్రాక్టు సంస్థలు నూటయాభై మంది కార్మికులను పనిలోనుండి తొలగించిన ఫలితంగా గత రెండు రోజులనుండి జరుగుతున్న దౌర్జన్య చర్యల ఫలితంగా సంక్షుభితమైన బరౌనీ నూనెశుద్ధి కర్మాగార స్థలంలో పరిస్థితి ఈ ఉదయం ప్రశాంతంగానే ఉన్నది.

పనిచేసే ప్రాంతంలో చాలాచోట్ల కార్మికులు మామూలుగానే హాజరైనట్టు అధికారికంగా తెలియ జేశారు. పనివారిని తొలగించటానికి నిర్ణయం గైకొన్న ఈ రెండు కంట్రాక్టర్ సంస్థలలో మాత్రమే మామూలు సంఖ్య కంటె తక్కువగా పనివారు హాజరయ్యారు.

కల్లోలాన్ని అణచి వేసేందుకు గాను పోలీసులు బాష్పవాయు ప్రయోగం, కాల్పులు మొదలైనవి జరుపవలసి వచ్చింది,

భద్రతకోసం చమురు శుద్ధి ప్రాంతాన్ని మాత్రం పోలీసులు గట్టిగా కాపలా కాస్తున్నారు. గస్తీ కూడా అధికం చేశారు.

తూర్పు ప్రాంతం డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాంఘీర్ జిల్లా మెజిస్ట్రేట్ కూడా ఇంకా ఇక్కడే క్యాంప్ చేసి ఉన్నారు,

ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసులో ప్రాసిక్యూషన్ సాక్షుల క్రాస్ పరీక్ష సమాప్తి

హైదరాబాదు, జూన్ 17 ఏ.ఎస్.ఎస్.

"ఫ్లాష్ పబ్లికేషన్స్ కేసులో" ప్రాసిక్యూషన్ సాక్షుల పరీక్ష జోరుతో ముగిసింది, మొత్తం 17 మంది ప్రాసిక్యూషన్ సాక్షుల పరీక్షించడం జరిగింది.

నేడు విచారణాధికారి శ్రీ అల్తాఫ్ హుసేన్ సుమారు ఆరు గంటలసేపు బోనులో నిలబడి క్రాస్ పరీక్షకు సమాధానాలు చెప్పారు.

"ఆంధ్ర ప్రదేశ్ అంధేరా ప్రదేశ్" అన్న కర పత్రం వ్రాసిన శ్రీ ఇ.వి. పద్మనాభన్ వకాల శ్రీ పి. కె. సైగల్ శ్రీ అల్తాఫ్ హుసేన్ నేడు మధ్యాహ్నం వరకు క్రాస్ పరీక్ష చేస్తూనే ఉన్నారు.

సివిల్ సర్వీసుల కొ ఆపరేటివ్ సొసైటీ అన్న సంస్థపేరి 'లేదని' ఐ. ఏ. యస్. అధికారులు కాని వారికోసం ఒక హౌసింగ్ సొసైటీ మాత్రం ఉన్నదని అందులో అందరు సభ్యులుగా చేరవచ్చునని విచారణాధికారి చెప్పారు. ఫారెస్టు కన్సర్వేటరు ఐ. ఏ. యస్. అధికారి అవునో కాదో తనకు తెలియదని ఆయన అన్నారు. ఇప్పుడు ఆ పదవిలో ఎవరు ఉన్నారో కూడా తనకు తెలియదని ప్రాసిక్యూషన్ సాక్షి అన్నారు.

కో ఆపరేటివ్ రిజిస్ట్రారు కార్యాలయంలో 58 మంది ఆంధ్రా అధికారులకు ఒక్క తెలంగాణా అధికారిని సూపరింటెండెంటు) డిప్యూటీ రిజిస్ట్రార్లుగా ప్రమోషన్ ఇచ్చిన మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయితే ఇది సీనియారిటీ ప్రకారం జరిగిందని, తెలంగాణాలో అసిస్టెంటు రిజిస్ట్రార్ల పదవులను రద్దు చేయడం జరిగింది కాబట్టి ఆంధ్రప్రాంతంలోని సబ్‌రిజిస్ట్రార్లను ఈ పదవులను ప్రమోట్ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

శ్రీ సైగల్:- అంటే డిపార్టుమెంటులో మొత్తం 118 మంది డిప్యూటీ రిజిస్ట్రార్లున్నారన్నమాట.

సాక్షి:- ఎంత మంది డిప్యూటీ రిజిస్ట్రార్లున్నారో నాకు తెలియదు ఫైనేన్స్ న్యాయవాది చేసిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ మోజంజాహీ మార్కెట్ వద్ద ఒకటి బషీర్‌బాగ్ వద్ద ఒకటి-రెండు ఆటోమెటిక్ ట్రాఫిక్ సిగ్నళ్లు ఏర్పాటుచేశారని, వీటిని ఏర్పాటుచేయడానికి 39 వేలు ఖర్చు అయిందని, ఇవి కొంతకాలం పని చేసి ఇప్పుడు పనిచేయడం లేదని కూడా ఆయన తెలిపారు.

పాకిస్తాన్ వెళ్ళిపోయిన వారి ఆస్తుల సంరక్షణాధికారి నుండి రాష్ట్ర పోలీసు ఇనస్పెక్టరు జనరల్ ఇల్లు కొన్నమాట వాస్తవమేనా అని ప్రశ్నించగా ఐ.జి.పి. శ్రీ వి. గోపాలకృష్ణ అనే వ్యక్తి వద్ద కొన్నారని, అంతర్జాతీయ పాస్‌పోర్టు కలిగిఉన్న నవాబ్ మన్సల్ జంగ్‌ను 1960లో పాకిస్తాన్‌కు వెళ్ళిపోవడానికి అనుమతించడం జరిగిందని కూడా ఆయన తెలిపారు.

శ్రీ సైగల్:- ఐ. జి.పి. గృహాన్ని రెండున్నర లక్షల మొత్తానికి కొనుగోలు చేయించిన మాట వాస్తవమేనా?

సాక్షి:- ఆయనకు లంచంగా డబ్బులు, అడ్వాన్సుల నిబంధనలను అనుసరించి అందుకు అవకాశముంది కాబట్టి కొనుగోలు చేయించడం జరిగింది.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ తన ప్రమేయం కడుపునొప్పి అప్పులబాధ పడలేక ముఖ్యమంత్రి నివాస గృహమైన గ్రీన్‌లాండ్స్‌లో కావలాదారైన యువకుడైన ఒక పోలీసు జవాను తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నమాట వాస్తవమేనని శ్రీ యం. యల్. శామ్యస్, శ్రీ ఉమామహేశ్వరరావు వారి సేవకు పరిగణనగా ఐదుగురు పత్రాలు లభించాయని సాక్షిఅంగీకరించారు. శ్రీ సైగల్:- రాష్ట్ర కౌన్సిల్‌తో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం 24 గంటల లోపల రికార్డు రేడియో నుండి ప్రసారమైన మాట వాస్తవమేనా?

సాక్షి:- నాకు తెలియదు.

శ్రీ సైగల్:- ముఖ్యమంత్రి పరోక్షంగ ఈ ప్రసంగంచేశారో తెలుపగలరా?

సాక్షి:- పరోక్షంగ లేదే చెప్పలేను.

శ్రీ సైగల్:- హిమాయత్ స్విమ్మింగ్ పూల్‌గా ఇన్‌చార్జిగా ఎవరైనా కాంగ్రెస్ నాయకులున్నారా?

సాక్షి:- మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ యస్. యం. జీలానీ ఇన్‌చార్జిగా ఉన్నారు.

శ్రీ సైగల్:-ఆయన కాంగ్రెస్ నాయకుడేనా?

సాక్షి:- నాకు తెలియదు.

సాక్షి మరికొన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ తనకు శ్రీ పద్మనాభన్ గత రెండు సంవత్సరాల నుండి తెలుసునని. ఆయన 1961 జూలై 16వ ప్రజలను హింసకు పాల్పడేటట్లు చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వంపై విద్వేషాన్ని రెచ్చగొడుతూ ప్రసంగించారని, ఐ.పి.సి. 153,506 సెక్షన్ క్రింద ఆయనపై కేసు పెట్టగా బాలుగవ సిటీ మెజిస్ట్రేటు ఆయనను విడుదల చేస్తూ తీర్పు ఇచ్చారని హైకోర్టుకు అప్పీలు చేయబడిందని ఆయన తెలిపారు 1961 జూలై 16 వతేదీన ప్రజలనుండి తోడేశిలో చేసిన ప్రసంగాన్ని తాను వినలేదని ఆయన అన్నారు.

శ్రీ పద్మనాభన్‌కు హోతీ కమీ బాగ్‌లో నెలకు 280 రూపాయలు అద్దె వచ్చే ఇల్లు ఉన్న సంగతి తనకు తెలియదన్నారు.

రెవెన్యూ కింద 4 కోట్లు, ఎక్సైజ్ కింద 3 25 కోట్లు, అటవీశాఖ కింద 0. 7 6 కోట్లు బకాయాలు ప్రభుత్వం వసూలు చేయవలసి ఉన్నదన్న విషయం కూడా తనకు తెలియదని ఆయన అన్నారు.

తక్కిన ఇద్దరు నిందితుల శ్రీ వజ్జన శ్రీ గురునాథ్ ప్రసాద్ వచ్చేనా శ్రీ శంకర్ రావు బిలోలికర్ కూడా సాక్షిని క్రాస్ పరీక్షా చేశారు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి రామచంద్రరావు ప్రాసిక్యూషన్ నడిపారు,

ట్రస్టుల పెట్టుబడి నిబంధనల సవరణ అవశ్యకత

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో శ్రీ త్యాగి ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూన్ 17 (పి.టి.ఐ.)

ట్రస్టుల పెట్టుబడికి సంబంధించి కంపెనీల చట్టంలో కొన్ని సవరణలు చేయవలసిందిగా శ్రీ మహావీర్ త్యాగి నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో సూచించారు. శ్రీ త్యాగి ప్రతిపాదనను కార్యవర్గం కేంద్ర మంత్రివర్గ పరిశీలనకు పంపడానికి నిశ్చయించింది.

కంపెనీల నిర్వాహకులు అనేక వర్గాలు కంపెనీలను పూర్తిగా తమ స్వాధీనం చేసుకోకుండా నిరోధించడానికి ప్రస్తుత కంపెనీల చట్టంలో ఎలాంటి అవకాశమూ లేదని శ్రీ త్యాగి అన్నారు.

తాము నిర్వహిస్తున్న కంపెనీల లాభాలతో పెట్టుబడిదారులు ట్రస్టులు ఏర్పాటుచేసి కంపెనీలను తమ స్వాధీనం చేసుకొనడానికి ఈనాడు పూర్తి అవకాశమున్నదని ఆయన అన్నారు.

కంపెనీల చట్టంలో శ్రీ త్యాగి క్రింది సవరణలుచేయాలని సూచించారు:

1. ట్రస్టులు, కొంత వరకు ప్రభుత్వ యాజమాన్యంగల తరి తర సంస్థలకు, వాటాదారుల స్థాయిలో జాయింట్ స్టాక్ కంపెనీలలో వోటు చేసే హక్కు వినియోగించే అవకాశం లేకుండా చేయడం.

2. తమ స్వంత పెట్టుబడుల ద్వారా వాటాలు పొంది సక్రమ మేనేజిమెంటు లోగల కంపెనీల ట్రస్టులు, ఇంకా ఇతర సంస్థల శ్రేయస్సుకు భంగం కలుగకుండా చేస్తూ అట్టివాటాల ద్వారా సంక్రమించే వోటు హక్కును కంపెనీలా కార్యాలలో పనిచేసే అధికారికి అప్పగించడం.

ప్రపంచ మహిళా మహాసభకు మాస్కోలో సన్నాహాలు

మాస్కో, జూన్ 17

జూన్ 24న మాస్కోలో జరగనున్న ప్రపంచ మహిళా మహాసభ శాంతి నిరాయుధీకరణ, దేశాలమధ్య మైత్రి మహిళల హక్కులగురించి ప్రజల జాతీయ స్వాతంత్రాలకి, బాలల ఆరోగ్యసౌఖ్యాలకూ సాగే పోరాటమూ యీ సమస్యలను చర్చిస్తుంది.

ఈ మహాసభ ప్రపంచ మంతటా లక్షోపలక్షల మహిళలలో గొప్ప ఆసక్తిని జనింపజేసింది, ఈ మహాసభ ఏర్పాటుకు హర్షిస్తూ వందలకొద్ది పుత్తరాలుసన్నాహక సంఘానికి వస్తున్నాయి.

ఈ మహాసభకు 120 దేశాలలో సన్నాహాలు జరుగుతున్నాయి మహాసభ లక్ష్యాలను విశదీకరిస్తూ సభలో సమావేశాలు జరుగుతున్నాయి. ప్రతినిధివర్గాలు ఏర్పడుతున్నాయి, వాటి ప్రయాణఖర్చులకై చందాలు వసూలవుతున్నాయి.

ఉదాహరణకు జపాన్‌లో సన్నాహక సంఘంలో 100 మహిళా సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. ఈ మహాసభ లక్ష్యాలను ప్రజలలో ప్రచారంచేయడానికియీసంఘం కృషి చాలాచేస్తూంది. ఇక్కడినుండి 42 మంది మహిళలు మహాసభకు ప్రతినిధులుగా వస్తారు.

ఆస్ట్రేలియా స్త్రీలు కూడా యీ మహాసభకు చురుగ్గా సన్నాహ మవుతున్నారు. వివిధ నగరాలలో సభలూ, ప్రదర్శనలూ జరుగుతున్నాయి, ట్రేడ్ యూనియన్లు "శాంతిరాణి" అనే పోటీ కూడా పెట్టాయి. ఇందులో పాల్గొనదలచినవారు మహాసభనిధికి ఒక పౌండ్ స్టెర్లింగు చెల్లించి స్త్రీలు శాంతి కొరకు వాంఛిస్తున్నారో మూడు కారణాలు వ్రాసిపంపాలి. ఆస్ట్రేలియా మహిళలు మహాసభకు రెండు పెద్దతివాసీలు బహూకరిస్తారు. మహాసభ సన్నాహాలలో చురుగ్గా పాల్గొన్న వారి పేర్లు దాని మీద లిఖించ బడతాయి.

మహాసభ ఎజెండాలోని వివిధ సమస్యలను చర్చించడానికి ప్రాస్సెల్స్‌లో 450 సభలూ సమావేశాలు జరిగాయి. మహాసభకు ఒక అభినందన సందేశంపై 50 వేల మంది స్త్రీలు సంతకాలు చేశారు, మే నెలలో ఫ్రెంచి మహిళల జాతీయ మహాసభ పారిస్‌లో జరిగింది.

ఈ మహాసభకు 89 ఆఫ్రికన్ దేశాల నుండి ప్రతినిధులు వస్తారు. ఈదేశాలన్నిటిలోనూ మహాసభ సన్నాహాలుచురుగ్గా సాగుతున్నాయి.

దక్షిణ అమెరికాలో - మెక్సికో ఉరుగ్వే బ్రెజిల్ చిలీ అర్జెంటైనాలలో సన్నాహక సంఘాలు చురుగ్గా పనిచేస్తున్నాయి. అమెరికా సంయుక్తరాష్ట్రాల మహిళలుకూడా యీ మహాసభ పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారు. అమెరికన్ ప్రతినిధి వర్గంలో వివిధ సంస్థలకు చెందిన మహిళలుంటారు.

సోవియట్ మహిళలు అతిథేయులు గాబట్టి యీ మహా సభకు ఉత్సాహంగా సన్నాహాలు చేస్తున్నారు. సన్నాహక సంఘంలో అన్ని రిపబ్లిక్‌ల నుండి వివిధ వృత్తులకు చెందిన మహిళలున్నారు.

సోవియట్ పత్రికలు మహాసభ సన్నాహాల గురించి విపులంగా వ్రాస్తున్నాయి, రేడియో టెలివిజన్ సంస్థలు ప్రసారం చేస్తున్నాయి. కవులు, చిత్రకారులు వాగ్గేయ కారులు యీ మహాసభను గుర్తించి కొత్త రచనలు చేస్తున్నారు. కొత్త కార్డులు, స్టాంపులు అచ్చవుతున్నాయి:

జూన్ 4వ తేదీన సోవియట్ మహిళా సంఘ విస్తృత సమావేశం జరిగింది. అది సోవియట్ ప్రతినిధి వర్గానికిచ్చిన ఆదేశాలు లక్షోపలక్షల సోవియట్ మహిళల ఆశలనూ వాంఛలనూ వ్యక్తం చేస్తున్నాయి. సోవియట్ మహిళలు శాంతిని జాతీయ విముక్తి వుద్యమాన్నీ గట్టిగా బలపరుస్తున్నారు. స్త్రీల హక్కుల కోసమూ, బాలల విద్య ఆరోగ్యం సౌఖ్యంకోసమూ సర్వదా పోరాడుతారు. తమ ప్రతినిధులు యితర దేశాల ప్రతినిధి వర్గంలోనూ సహకరించి మహాసభ ముందున్న ముఖ్య సమస్యల పరిష్కారానికై కృషి చేయాలనీ, ప్రపంచ మహిళల ఐక్యతను బలపర్చాలనీ సోవియట్ మహిళలు ఆదేశించారు.

రోమ్‌లో విమాన ప్రమాదం: ఇద్దరి మృతి

రోమ్, జూన్ 16 (ఎ. పి)

రోమ్ సెంట్రల్ రైల్వే స్టేషన్ తూర్పు నగర సమీపంలో ఒక చిన్న ప్రయివేటు విమానం భవనానికి ఢీకొన్నఫలితంగా దానిలోఉన్న ఇద్దరు ఇటాలియన్‌లు మరణించారు

రైల్వేస్టేషన్ సమీపంలోని భవనానికి తగిలి అగ్ని ప్రజ్వలించింది. గురుపట్టడానికి కూడా వీలులేనంతగా వీరి శరీరాలు కాలిపోయాయి.

సోవియట్ కళాకారుల మహాసభ :

భావస్వేచ్ఛను తిరిగి రూపుమాపతలపెట్టిన రష్యా నాయకులపై స్టాలిన్ ప్రేతాత్మ వికటాట్టహాసమా ?

(విలియర్ రయాన్ ఎ. పి. ప్రత్యేక విలేఖరి)

న్యూయార్క్, జూన్ 17

ఇటీవల దాదాపుగా లభించిన భావస్వేచ్ఛ కేవలం రొచ్చు గుంటగా